# సూర్య

www.suryaa.com

## రంగారెడ్డి-వికారాబాద్ మేడ్చల్

మంగళవారం 2 జూలై 2024

పేజీలు : 9


# పూజల కోసం వెళితే దౌర్జన్యం



- నలుగురు వ్యక్తుల బైండోవర్
- తమపై పోలీసులు దౌర్జన్యం చేశారని కొండకల్ తాండ గ్రామస్తుల ఆరోపణ
- అపర్ణ వెంచర్ యజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

శంకరపల్లి మేజర్ న్యూస్( జూలై 1) దర్గా దగ్గర పూజలు చేసుకోవడానికి వెళ్తే తమపై పోలీసులు దౌర్జన్యం చేసినట్లు కొండకల్ తాండ గ్రామస్తులు ఆరోపించారు. గ్రామస్తులు తెలిపిన వివరాలు ప్రకారం తాము తమ తాండ పరిధిలోని అపర్ణ వెంచర్ లో గల దర్గా వద్ద ప్రత్యేక పూజలు చేస్తుంటే, అపర్ణ వెంచర్ యజమాన్యం తమపై కక్ష సాధింపుతో, అపర్ణ వెంచర్ వారు పోలీసుల సహాయంతో తమపై దాడి చేశారని గ్రామస్తుల ఆరోపించారు. మిగతా 2లో

# ఇదెక్కడి దౌర్జన్యం..

- బడా రియాల్టర్ దాష్టికం
- కోర్టులో ఉన్న స్థలంలో నిర్మాణాలు ఎలా చేపడుతారని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు లంకల సంజీవరెడ్డి మండిపాటు



గండిపేట్, మేజర్‌న్యూస్ (జులై 01) : నక్షబాటతో పాటు కోర్టు పరిధిలో ఉన్న స్థలంలో ఉన్న రోడ్డును ఓ రియల్టర్ దర్జాగా కబ్జా చేస్తూ ప్రహారీని నిర్మిస్తున్నాడని స్థల యజమాని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు లంకల సంజీవరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.

కోర్టులో వివాదంలో ఉన్న పట్టించుకోకుండా నిర్మాణాలను ప్రారంభించడం ఏంటని ఆయన ప్రశ్నించారు. కిస్మత్‌పూర్‌లో సోమవారం ఆయన మాట్లాడుతూ.. గండిపేట్ మండల కిస్మత్‌పూర్‌లో అశోక బిల్డర్స్, లీగ్ బిల్డర్స్ సంస్థలు, విల్లాల నిర్మాణాలను ప్రారంభించాయన్నారు. రియాల్టర్ విశ్వనాథ్ ఆధ్వర్యంలో ఈ పనులను చేపడుతున్నారని తెలిపారు. మిగతా 2లో

## తాండూరులో నాలాల కబ్జాలను

# తొలగించడం కోసం ప్రత్యేక చర్యలు

- అండర్ డ్రైనేజీ కోసం దృష్టి
- 16కోట్లతో చిలుక వాగు అభివృద్ధి
- ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి



తాండూరు మేజర్ న్యూస్ (జూలై 02)ః

తాండూరు మున్సిపాలిటీ లో కబ్జాలకు గురైన నాలా లను తొలగించడం కోసం ప్రత్యేక చర్యలూ తీసుకోనున్నట్లు తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. కబ్జా దారులపై చర్యలూ తప్పావు అని ఆయన హెచ్చరించారు.

తాండూరులోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో సోమవారం నాడు ఆయన వివిధ శాఖలకు చెందిన అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ... మిగతా 2లో

## తాండూరు పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి

- ★ కొత్త చట్టాల అమలుపై దృష్టి పెడతాం
- ★ చోరీలు, మత్తు పదార్థాల రవాణాపై కఠిన చర్యలు
- ★ వికారాబాద్ జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి



తాండూరు మేజర్ న్యూస్ (జులై 01)ః కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన కొత్త చట్టాలను అమలు చేయడం కోసం ప్రజలకు అవగాహన కల్పించేలా వివిధ కార్యక్రమాలు చేపడతామని వికారాబాద్ జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి పేర్కొన్నారు. తాండూరు పట్టణంలోని పోలీస్ స్టేషన్ ను సోమవారం నాడు స్థానిక డీఎస్పీ బాలకృష్ణ రెడ్డి తో కలిసి తనిఖీ చేసి రికార్డ్ లను పరిశీలించారు. తాండూరు ప్రాంతంలోని శాంతి భద్రతల పరిస్థితులు,వివిధ నేరాల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త చట్టాలు,భారతీయ న్యాయ సంహిత,భారతీయ నాగరిక్ సురక్ష సంహిత,తదితర వాటిపై అవగాహన కల్పించేందుకు కార్యక్రమాలు చేపట్టనున్నట్లు చెప్పారు. ఈ నెల 10వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ లల్లో అవగాహన కార్యక్రమం కల్పిస్తామని ఆయన వెల్లడించారు. తాండూరులో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ మంజూరు ఉన్నదని,స్థలం గుర్తించేలా కలెక్టర్ కు నివేదిక అందిస్తామని ఆయన వెల్లడించారు. తెలంగాణ,కర్ణాటక రాష్ట్రాల సరిహద్దు ప్రాంతాల్లో కూడా శాంతిభద్రతల పై దృష్టి పెట్టినట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో తాండూరు టౌన్ సిఐ సంతోష్ కుమార్,ఎస్.ఐ కాశినాథ్,తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ కార్యకర్తలకు అండగా ఉంటా

- కార్యకర్తలెవరు అధైర్యపడొద్దు
- బీఆర్ఎస్ పార్టీలోనే కొనసాగుదాం
- కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ పార్టీ పటిష్టమవుతుంది
- మాజీ మంత్రి సబితాఇంద్రారెడ్డి

చేవెళ్ల,మేజర్‌న్యూస్(జూలై 1)ఃబీఆర్ఎస్ కార్యకర్తలెవరు అధైర్యపడోద్దని, కార్యకర్తలకు అండగా ఉంటానని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి భరోసా కల్పించారు. చేవెళ్ల మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి సబితా ఇంద్రా రెడ్డిని నగరంలోని ఆమె నివాసంలో మర్యాదపూర్వ కంగా కలిశారు. చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాద య్య బీఆర్ఎస్‌పార్టీ వీడి కాంగ్రెస్‌లో చేరడంతో చేవెళ్ల బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు మీరే అండగా ఉండాలని వేడుకున్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.... చేవెళ్ల బీఆర్ఎస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు అండగా ఉంటానని, పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. వారంలో ఒక్కరోజు చేవెళ్లకు వస్తానని కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. కేసీఆర్ మార్గదర్శకంలో పార్టీ ఉన్నతికి కృషి చేద్దామని, తెలంగాణకు బీఆర్ఎస్ పార్టీ శ్రీరామరక్షా అన్నారు. లీడర్లు వెళ్లితే పోయేది ఏమిలేదని లేదని పార్టీకి కార్యకర్తలు బలంగా ఉన్నారని సూచించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపే లక్ష్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. మాజీ మంత్రిని కలిసిన వారిలో డీసీఎంఎస్ చైర్మెన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి, సీనియర్ నాయకులు దేశమోళ్ల ఆంజనేయులు, మాజీ మంగలి బాల్‌రాజ్, మాజీ సర్పంచులు మల్లారెడ్డి, నరహరిరెడ్డి, ఎన్ను జంగారెడ్డి, నాయకులు కుర్వ మల్లేష్, మహేందర్, చంద్రశేఖర్‌రెడ్డి, మాధవ్‌గౌడ్, రాములు, మాధవ్‌రెడ్డి, బ్యాగరి నర్సింలు, చందు, నారాయణ, ప్రభాకర్, వెంకటేశ్, ఎంపీటీసీ రవీందర్, మాజీ ఎంపీటీసీ ఎల్లయ్య ఉన్నారు.



# ప్రత్యేక మహాజన సభ సమావేశం



షాబాద్ మేజర్ న్యూస్ (జూలై 01) : మండల కేంద్రంలోని రైతు వేదికలో సోమవారం ఉదయం 9 గంటలకు రైతు బంధు పథకం అమలుపై సాధ్యాసాధ్యాలను తెలుసుకోవడానికి మండలంలోని గ్రామాలనుండి వచ్చిన రైతుల అభిప్రాయాలు డి ఎ ఒ అధికారి గీతా రెడ్డి సేకరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... కార్యక్రమంలో 50 మంది రైతులు పాల్గొన్నారని వారు 10 ఎకరాల భూమి ఉన్న రైతులకు సాగు చేసే రైతులకు మాత్రమే రైతుబంధు ఇవ్వాలని 30 మంది రైతులు, 5 ఎకరాల సాగు భూమి ఉన్న వారికి మాత్రమే రైతుబంధు ఇవ్వాలని నలుగురు రైతులు, పది ఎకరాలు ఉన్న రైతులందరికీ ఇవ్వాలని ముగ్గురు, భూమి ఉన్న ప్రతి ఒక్కరికి ఇవ్వాలని ముగ్గురు, కౌలు రైతులకు,ఆదాయపు పన్ను చెల్లించే రైతులకు కూడా ఇవ్వాలని 5 మంది, ప్రభుత్వ ఉద్యోగులకు ఇవ్వాలని ఒకరు తమ అభిప్రాయాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎ డి ఎ రమాదేవి, అసిస్టెంట్ రిజస్ట్రార్ సత్యనారాయణ రెడ్డి, పి ఎ సి సి అధ్యక్షుడు చల్ల శేఖర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు మద్దూరి మల్లేష్,వ్యవసాయ అధికారిని రాజేశ్వరి,డైరెక్టర్ రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# పూరి జగన్నాథ్ రథయాత్ర వాల్‌పోస్టర్ ఆవిష్కరణ



ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (జూలై 01): హైద్రాబాద్ కూకట్‌పల్లి ఇస్కాన్ దేవాలయ సౌజన్యంతో ఈనెల 12న ఆమనగల్లు పట్టణానికి రానున్న పూరి జగన్నాథ్ (శ్రీకృష్ణుడు) రథయాత్రకు సంబంధించి రూపొందించిన ప్రచార వాల్‌పోస్టర్లు, కరపత్రాలను సోమవారం పూరిజగన్నాథ్ రథయాత్ర నిర్వాహణ వ్యవస్థాప్రముఖుల ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 12న మధ్యాహ్నం 3-30 గంటలకు ఆమనగల్లు పట్టణ సమీపంలోని అయ్యప్పకొండ నుండి రథయాత్ర ప్రారంభమవుతుందని తెలిపారు. అయ్యప్పకొండ నుండి మార్కండేయటెంపుల్ దేవాలయం వరకు కొనసాగిన అనంతరం కన్యకాపర మేశ్వరీ ఆలయంలో ప్రత్యేక పూజలు, ప్రవచనాలు ఉంటాయని వివరించారు. ఈ రథయాత్రకు ఆమనగల్లు పట్టణంతో పాటు మండలంలోని గ్రామాలు, తాండాలతో పాటు సమీప మండలాలైన మాడ్గుల, తలకొండపల్లి, కడ్తాల్, వెల్దండ మండలాలకు చెందిన భక్తులు, ప్రజలంతా అధికసంఖ్యలో తరలిరావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పూరిజగన్నాథ్ రథయాత్ర నిర్వాహణ వ్యవస్థాప్రముఖులు తల్లోజు వెంకటయ్య, పాపిశెట్టి రాము, ఎంగలి బాలకృష్ణ, ముక్కెరి కృష్ణయ్య, పాతకోట శ్రీశైలం, బద్రయ్య, భరత్, అప్పి, మల్లేష్, మధుసూధనాచారి, మోహన్‌రెడ్డి, రాము తదితరులు పాల్గొన్నారు.

### రైతు భరోసా పథకం పై ఈ నెల 3న అభిప్రాయ సేకరణ సమావేశం
### ముఖ్య అతిథులుగా కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (జులై 01) : మండల పరిదిలోని వెంకటాపూర్ గేట్ వద్ద ఉన్న వెంకటేశ్వర ఫంక్షన్ హాల్‌లో ఈ నెల 3వ తారీకు మధ్యాహ్నం 2 గంటలకు సహకార సంఘం ఆధ్వర్యంలో రైతు భరోసా పథకం పై అభిప్రాయ సేకరణ సమావేశం నిర్వహించనున్నట్లు పీఏసీఎస్ చైర్మన్ గట్ల కేశవరెడ్డి తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని సహకార సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొనే ఈ సమావేశానికి సింగిల్ విండో డైరెక్టర్లు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, రైతులు హాజరై రైతు భరోసా పథకం పై అభిప్రాయాలను తెలియజేయాలని ఆయన కోరారు. ఉమ్మడి తలకొండపల్లి మండలంలోని 39 గ్రామాల నుంచి రైతులు హాజరవుతారని ఆయన తెలిపారు.

# ఆర్టీసీని ఆదరించండీ.. అండగా ఉంటుంది

– షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ – డిపో పరిధిలో తొమ్మిది బస్సుల ప్రారంభం



షాద్‌నగర్, మేజర్ న్యూస్ (జులై 01): ప్రజలు ఆర్టీసీని ఆదరించాలని ఆర్టీసీని ఆదరిస్తే ప్రజలందరికీ అండగా ఉంటుందని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. షాద్‌నగర్ డిపో పరిధిలో కొత్తగా 9 ఆర్టీసీ బస్సులను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ.. షాద్‌నగర్ ఆర్టీసీ డిపో ప్రగతికోసం పూర్తిస్థాయిలో కృషి చేస్తానన్నారు. 17కొత్త బస్సులు వచ్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని, ప్రస్తుతం 9 వచ్చాయన్నారు. త్వరలోనే మిగతా బస్సులు వచ్చేందుకు కృషి చేస్తానన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వమని, ప్రజలకు అండగా ఉండాలన్న ఉద్దేశ్యంతో ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేస్తుందన్నారు. పేద మధ్య తరగతి ప్రజలకు అండగా ఉండాలన్న ఉద్దేశ్యంతో మహిళలకు ఉచిత ఆర్టీసీ సేవలను ప్రవేశ పెట్టిందన్నారు. ఉచిత ఆర్టీసీ సేవలవల్ల చదువుకునేందుకు విద్యార్థులకు, కూలీ పనులకు వెళ్లేందుకు కూలీలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. అనంతరం ఆర్టీసీ బస్సులో లింగారెడ్డిగూడ, చంద్రాయన్‌గూడ, నందిగామ, విజయలక్ష్మి, కొత్తూరు, తీగాపూర్, ఫాతిమాపూర్, చేగూరు గ్రామాల మీదుగా ప్రయాణం కొనసాగించారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ ఉష, జెడ్పీటీసీ వెంకట్‌రెడ్డిరాంరెడ్డి, ఎంపీటీసీ భార్గవ్‌కుమార్‌రెడ్డి, బాబర్‌ఖాన్, అందె మోహన్, లింగారెడ్డిగూడ అశోక్, పాల్గొన్నారు.

## ఎంపిపి నిర్మల శ్రీశైలంగౌడ్‌కు ప్రజా సేవ పురస్కారం



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (జులై 01) : ఆమన్‌గల్లు మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మి గార్డెన్‌లో సోమవారం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కల్వకుర్తి నియోజక వర్గంలోని జడ్పీటీసిలు, ఎంపిపి, ఎంపిటీసీల ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ నవీన్ కుమార్‌రెడ్డి, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌లు హజరయ్యారు. ఉప్పల చారిటబుల్ ట్రస్టు చైర్మెన్ ఉప్పల వెంకటేష్ ఆధ్వర్యంలో తన ట్రస్టు ద్వార ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన ఎంపిటీసిలను, మండల పరిషత్ అధ్యాక్షురాలు నిర్మల శ్రీశైలంగౌడ్‌కు ఉప్పల చారిటబుల్ ట్రస్టు ప్రజాసేవ పురస్కారాన్ని అందజేస్తు శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉప్పల వెంకటేష్ మాట్లాడుతూ గత 5సంవత్సరాలుగా ప్రజా ప్రతి నిధులుగా కొనసాగుతూ ప్రజలకు సేవలందిన ఎంపిటీసీలను, ఎంపిపిలను, జడ్పిటీసీలను ట్రస్టు సహకారంతో సన్మానించడం జరిగిందన్నారు. పుట్టుక నీది, చావునీది, బ్రతుకంతా దేవానిది అన్న మాటలకు అక్షర రూపాలై నిలచిన సమాజాభివృద్దిలో భాగస్వాములైన ప్రజా ప్రతినిధులకు వారి 5సంవత్సరాల సేవలను కొనియాడుతూ ఉప్పల చారిటబుల్ ట్రస్టు ప్రజా సేవ పురస్కారం అందజేయడం జరిగిందన్నారు. మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి, ఆర్ఎస్ ప్రవీణ్, మార్కెట్ మాజీ చైర్మెన్ శ్రీనివాస్‌రెడ్డి, కడ్తాల్ జడ్పిటీసి దశరత్‌నాయక్, దశరత్ నాయక్, ఎల్ ఎన్ రెడ్డి, జడ్పి కో ఆప్షన్ రెహమాన్, ఎంపిపిలు, ఎంపిటీసిలు, మాజీ సర్పంచ్‌లు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న పేదలకు సీఎం సహాయనిధి వరం



షాబాద్ మేజర్ న్యూస్ (జూలై 01) :అనారోగ్యంతో బాధపడుతున్న పేదలకు సీఎం సహాయనిధి వరంగా మారిందని చేవెళ్ళ అసెంబ్లీ ఇంచార్జ్ భీమ్ భరత్ అన్నారు. శాబాద్ మండలం ఎట్ల ఎర్రవల్లి గ్రామానికి చెందిన పట్లోళ్ల సాయిగణేష్ రెడ్డి తండ్రి ప్రభాకర్ రెడ్డి గారికి సీఎంఆర్ఎఫ్ ఎల్వోసీ మంజూరు కాగా సోమవారం. మినిస్టర్ క్వార్టర్స్ లో గౌరవనీయులు తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి శ్రీ గడ్డం ప్రసాద్ గారి ఆధ్వర్యం లో వారి నివాసంలో బాధిత కుటుంబసభ్యులకు చేవెళ్ళ అసెంబ్లీ ఇంచార్జ్ శ్రీ పామేన భీమ్ భరత్ గారు అందజేశారు మరియు వీరితోపాటు పాల్గొన్న రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సభ్యులు సత్యనారాయణ రెడ్డి, టీ పిసిసి కార్యదర్శులు సురేందర్ రెడ్డి, ఆ గ్రామ సీనియర్ నాయకులు వేణు, రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# పూజల కోసం వెళితే దౌర్జన్యం



**మొదటిపేజీ తరువాయి...** తమ గ్రామానికి చెందిన సురేష్, రవి, జగన్, రవిలను బలవంతంగా పోలీసులు లాకెల్లి బైండోవర్ చేశారని అన్నారు. తాము పూజలు నిర్వహిస్తున్న దర్గా బీలాదాకాల భూమిలో ఉందని వారు తెలిపారు. గతంలో 30 ఎకరాల ప్రభుత్వ భూమి ఉండగా తరతరాల నుండి తాము ఇక్కడ పూజలు నిర్వహిస్తున్నామని, అదే మాదిరిగానే తాము పూజలు నిర్వహిస్తుంటే అపర్ణ వెంచర్ యజమాన్యం పోలీసుల సహాయ సహకారాలతో రూపాయి దౌర్జన్యం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు భూమిని మొత్తం సర్వే చేసి ప్రభుత్వ భూమిని వెంటనే భోజనం చేసుకోవాలని అధికారులను కోరారు. ఈ విషయంపై వీరబాబు ను అడగగా, తాము ఎవరిపై దౌర్జన్యం చేయలేదని, అపర్ణ వెంచర్ యజమాన్యం తమకు కంప్లీట్ ఇస్తేనే తాము కొందరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని బైండోవర్ చేసినట్లు తెలిపారు.

## తాండూరులో నాలాల కబ్జాలను
# తొలగించడం కోసం ప్రత్యేక చర్యలు

**మొదటిపేజీ తరువాయి...** రెండు రోజుల క్రితం కుర్సిన చిన్నా పాటి వర్షానికే కొన్ని కాలనీల ల్లో ఇళ్లలోకి నీరు రావడం జరిగింది అని ఆయన అన్నారు. అక్కడక్కడ నాలలు కబ్జాలకు గురి కావడంతో ఈ పరిస్థితి దాపురించిందని ఆయన చెప్పారు. గతంలో నలభై యాభై వేల జనాభాకు అనుగుణంగా మురుగు కాల్వలు నిర్మించారని ఇప్పుడు పరిస్థితి డబల్ ఉంది అని గుర్తు చేశారు. వివిధ కారణాలతో నీ పరిస్థితి ఘోరంగా తయారైంది అని అన్నారు అక్రమ నిర్మాణాలను తొలగించడానికి తగిన చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. వరద నీటితొ ప్రజలు ఇబ్బందులు పడకుండా యాక్షన్ ప్లాన్ చేపట్టాలి అని అన్నారు. పదహారు కోట్ల రూపాయల తో చిలుక వాగు ను అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు పలిషింగ్ మిస్సన్స్ వారు కూడా సుద్దను ఎక్కడ బడితే అక్కడ పోస్తున్నారు అని ఆయన చెప్పారు అభివృద్ధి పనుల కోసం ప్రతి ఒక్కరూ సహకరించాలి అని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ స్వప్న, కమిషనర్ విక్రమ్ సిమా రెడ్డి, కౌన్సిలర్స్ విజయ దేవి, నీరజ, సాహు శ్రీలత, రాము తో పాటు వివిధ శాఖలకు చెందిన అధికారులూ పాల్గోన్నారు.

# ఇదెక్కడి దౌర్జన్యం..

**మొదటిపేజీ తరువాయి...** సోమవారం ఉదయం 6 జేసీబీలతో పాటు ట్రాక్టర్లతో వచ్చిన వందలాది మంది కార్మికులు గ్రామం గుండా తమ పొలంలోకి వెళ్లే నక్షబాటను కబ్జా చేస్తూ నిర్మాణాలను ప్రారంభించాడని ఆరోపించారు. అందరూ నడిచే రోడ్డు అయినప్పటికీ రియాల్టర్ ఇదేది పట్టించుకోకుండా భారీ షెడ్లను వేస్తూ నిర్మాణాలను చేపడుతున్నాడని సంజీవరెడ్డి ఆరోపించారు. దీంతో పాటు సర్వే నెంబర్ 15, 16, 17, 20, 22, 23 లోని 14 ఎకరాల 14 స్థల విషయమై కోర్టులో వివాదం నడుస్తుందన్నారు. రంగారెడ్డి జిల్లా ఐదవ 11 వ అడిషనల్ జిల్లా కోర్టుతో పాటు ప్రిన్సిపల్ అడిషనల్ కోర్టులో ఓఎస్ నెంబర్ 664/23, 886/23, 78/24 అయినప్పటికీ రియాల్టర్ కోర్టు ఉత్తర్వులను సైతం పట్టించుకోకుండా పనులు నిర్వహిస్తున్నాడని ఆరోపించారు. ఈ విషయంలో అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ బడా రియాల్టర్ మూసి పరివాహక ప్రాంతాన్ని కబ్జా చేయడంతో పాటు బఫర్ జోన్‌లో విల్లాలను నిర్మించాడని స్థానికులు అనేక ఫిర్యాదులు చేశారని గుర్తు చేశారు. పత్రికల్లో సైతం కథనాలు వచ్చాయని వెల్లడించారు. కానీ ఇరిగేషన్‌తో పాటు మూసీ డెవలప్‌మెంట్ అథారిటీ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదని తెలిపారు. మూసి అథారిటీ, ఇరిగేషన్, రెవెన్యూ, బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ అధికారులు ఈ విషయంలో వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. నిర్మాణ పనులను వెంటనే ఆపివేసి నక్షబాటను పునరుద్ధరించాలని కోరారు.

# ప్రజావాణి అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి

● కలెక్టర్ గౌతం పోట్రూ
● ప్రజావాణికి దాఖలైన 114 అర్జీలు


కలెక్టర్ గౌతం పోట్రూ

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ ( జులై 01)ః రాష్ట్ర ప్రజా భవన్ లో నిర్వహిస్తున్న ప్రజావాణి నుంచి వచ్చిన మేడ్చల్ జిల్లాకు సంభందించిన అర్జీలను త్వరిత గతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి లో కలెక్టర్ గౌతం జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి మీటింగ్ హాల్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుంచి అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, లా ఆఫీసర్ చంద్రావతి తో కలిసి దరఖాస్తులను స్వీకరించారు. అనంతరం కలెక్టర్ గౌతం అధికారులనుద్దేశించి


ప్రజావాణిలో పాల్గొన్న అధికారులు

మాట్లాడుతూ... అధికారులందరూ తమ శాఖలకు ఇప్పటి వరకు వచ్చిన దరఖాస్తులను అన్నింటినీ వెంటనే పరిష్కరించాలన్నారు. మీ పరిధిలో పరిష్కరించలేని దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి, పై అధికారులకు ఆన్ లైన్ లో అప్డేట్ చేయటం తో పాటు దరఖాస్తుదారునికి కూడా వివరాలు , సమాచారం ఇవ్వాలని సూచించారు. కాగా, ఈ సారి ప్రజావాణి కార్యక్రమంలో 114 జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు దరఖాస్తు చేసుకున్నారు. జిల్లాలోని వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# సాదాసీదాగా మండల సర్వసభ్య సమావేశం

● ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న కాంగ్రెస్ పార్టీ ● ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, తాండూర్ శాసనసభ్యులు మనోహర్ రెడ్డి


సమావేశంలో మాటాడుతున్న ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (జులై 01)ః స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల అధ్యక్షులు సంగం అనిత రవీందర్ గౌడ్ అధ్యక్షతన సోమవారం సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించే మండల సర్వసభ్య సమావేశం మొక్కుబడిగా సాగింది. ఈ సమావేశంలో గ్రామాలలో నెలకొన్న సమస్యలు, అభివృద్ధిపై ఎంపిటిసిలు తమ సమస్యలను సభ దృష్టికి తీసుకువచ్చారు. వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇస్తూ ప్రగతి నివేదికను చదివి వినిపించారు. గ్రామాలలో విద్యుత్ సమస్యలు పేరుకుపోయాయని విద్యుత్ అధికారులు స్పందించకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని సమావేశం దృష్టికి , ఎంపిటిసిలు తీసుకువచ్చారు. గత సమావేశంలో అధికారుల దృష్టికి తీసుకువచ్చిన సమస్యలు పరిష్కారం కాలేదని ప్రజా ప్రతినిధులు అసహనం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి ,ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, తాండూర్ శాసనసభ్యులు బుయ్యాని మనోహర్ రెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు సంక్షేమం ప్రభుత్వ లక్ష్యమని,అందులో భాగంగా రైతులకు పంట పెట్టుబడి సహాయంగా రైతు భరోసా పథకం అర్హులైన ప్రతి లబ్ధిదారులకు ఇచ్చేందుకు ప్రభుత్వం రైతుల అభిప్రాయ తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం ఆగస్టు 15 లోపే రైతులకు రెండు లక్షల రూపాయలు రుణం మాఫీ చేయడం జరుగుతుందని,ఈ విషయంలో రైతులు ఆందోళన పడాల్సిన అవసరం లేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ప్రజల కు ఆరు గ్యారంటీపథకాలు హామీ ఇచ్చిం దని, వంద రోజుల్లోనే ఐదు గ్యారంటీ ప థకాలను ప్రవేశపెట్టిందని పేర్కొన్నారు తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిన టిఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెప్పారని పేర్కొన్నారు , కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంబడి ఆరు పథకాన్ని గ్యారంటీ పథకాలలో ఐదు పథకాలను నెరవేర్చమని పరలోని గ్యాస్ సిలిండలను పంపిణీ చేస్తామని పేర్కొన్నారు అన్ని విధాల ఆదుకునే ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ అని గుర్తు చేశారు.ఈ కార్యక్రమం లో వైస్ ఎంపీపీ స్వరూప వెంకట్ రామ్ రెడ్డి, పిఎసిఎస్సి చైర్మన్ రవీందర్ గౌడ్,కోఆప్షన్ సభ్యులు శంషుద్దీన్, ఎంపీటీసీల ఫోరం ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ,గౌతాపూర్ ఎంపీటీసీ పి నరేందర్ రెడ్డి అలియా సాయి రెడ్డి, ఎంపీటీసీలు, రాజ్ కుమార్ శివకుమార్, వసంత్ కుమార్, శాంతప్ప, శ్యామలశేఖర్,మల్లమ్మ, రత్నమాల,సుశీల వెంకటేష్, రవి సిందే, సీతా బాయి, అధికారులు ఎంపీడీవో విశ్వ ప్రసాద్, తాసిల్దార్ తారా సింగ్, డి ఈ వెంకటేశ్వర్లు, ఎంఈఓ వెంకటయ్య గౌడ్,ఎంపీ ఓ రతన్ సింగ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్‌లో అంతారం తాండా వాసుల నిరసన

● రైతు కుటుంబం మొత్తం 70 మంది కలెక్టరేట్ ముందు వంటావార్పు ● మా భూమి కబ్జాలోకి మేము వెళ్తే పోలీసులు అడ్డుకుంటున్నారని కలెక్టర్ కి ఫిర్యాదు చేసిన బాధితులు

వికారాబాద్, మేజర్‌న్యూస్ (జులై 01)ః మాభూమి కబ్జాలోకి మేము వెళ్లాలంటే పోలీసులకు భయపడాల్సి వస్తుంది. మా భూమిపై పోలీసుల పెత్తనం ఏంటి అంటూ సోమవారం కలెక్టర్ కార్యాలయం ముందు ఓ రైతు కుటుంబం మొత్తం దాదాపు 70 మంది నిరసన వ్యక్తం చేశారు. సోమవారం ప్రజావాణి ఉండడంతో ఎలాగైనా మా సమస్య కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లాలని ఆలోచనతో కుటుంబం మొత్తం కలెక్టర్ కార్యాలయం ముందు వంటావార్పు నిర్వహించారు. పెద్దలు, పిల్లలు అందరూ కలిసి కలెక్టర్ కార్యాలయం ముందు కూర్చుని సద్ది కట్టుకొని వచ్చి తింటూ నిరసన తెలిపారు. వివరాల్లోకి వెళ్తే వికారాబాద్ జిల్లా, తాండూరు మండలం, అంతారం గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 136లో మాకు 9.14 ఎకరాల భూమి ఉంది. మా భూమి లోకి మమ్మల్ని వెళ్ళనివ్వకుండా తాండూర్ కు చెందిన ప్రముఖ నాయకుడు లీడర్ బెదిరిస్తున్నాడని, పోలీసులను పంపి మా భూమి కబ్జాలోకి మమ్మల్ని వెళ్ళనివ్వకుండా చేస్తున్నాడని కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు.

మాపై దరిజన్యం చేస్తున్న వ్యక్తిపైనే కాక, పోలీసులపై కూడా చర్యలు తీసుకొని మాకు న్యాయం చేయాలని కలెక్టర్ కోరారు. ఈ విషయం కార్యాలయాల చుట్టు ఎన్నిసార్లు తిరిగిన ప్రయోజనం లేదని ఈసారి మా సమస్య తీరే వరకు కలెక్టరేట్



కార్యాలయం వద్దనే ఉండాలని వచ్చామని వారు తెలిపారు. తమకు న్యాయం చేసే వరకు ఇక్కడి నుంచి జరిగేది లేదని స్పష్టం చేశారు. రైతు కుటుంబం నిరసన విషయం తెలుసుకున్న కలెక్టర్ ప్రతీక్ జైన్ ప్రజావాణి కార్యక్రమం అనంతరం మాట్లాడుతానని హామీ ఇచ్చారు. ప్రజావాణి తర్వాత వారితో మాట్లాడి ఆ భూమిపై కోర్టు కేసు ఉందని తెలుసుకొని, భూమి కోర్టు పరిదిలో ఉంది కాబట్టి, చట్ట పరిధిలో మేము చేయాల్సిన న్యాయం ఏమీ ఉన్నా చేస్తామని హామీ ఇచ్చారు. దాంతో రైతులు అక్కడి నుంచి వెళ్లిపోయారు.

## అభిషేక్ అగస్త్య విధుల్లో బాధ్యత కలిగిన అధికారి

● మేడ్చల్ నుండి బదిలీపై ఖమ్మం జిల్లా మున్సిపల్ కమిషనర్ గా బదిలీపై వెళ్లారు ● అదనపు జిల్లా కలెక్టర్ అగస్త్యను సన్మానించిన మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ పోట్రూ



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్: మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) అభిషేక్ అగస్త్య ఓ బాధ్యత కల్గిన ఉత్తమ అధికారని మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ పోట్రూ ప్రశంసించారు. జిల్లాలోని అందరినీ సమన్వయం చేసుకుంటూ, పనితీరు లో సమర్థుడైన అధికారిగా అభిషేక్ అగస్త్య మంచి పేరు తెచ్చుకున్నారని కొనియా డారు.సోమవారం రోజు కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) అభిషేక్ అగస్త్య ఖమ్మం మున్సిపల్ కమిషనర్ గా బదిలీ పై వెళ్తున్న సందర్భంగా ఆత్మీయ సన్మాన సభ జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ శాలువా, పూల భోకే తో ఘనంగా సన్మానించారు. అదనపు కల ెక్టర్ విజేందర్ రెడ్డి,లా ఆఫీసర్ చంద్రావతి కూడా శాలువా,భోకే ల తో సత్కరించారు.అనంతరం జిల్లాకు చేసిన సేవలు మరవ లేమని, అధికా రులు కొనియాడారు .మున్సిపల్ కమిషనర్లు లు,జిల్లా అధికా రులు,మండల స్థాయి అధికారులు కూడా అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య ను శాలువాల తో సన్మానించి, మోమెంట్ లు అందజేశారు.

## తాండూరు మండల ఎంపీటీసీలకు ఘనంగా సన్మానం

● ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి, ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి



తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (జులై 01)ః తాండూరు మండల సర్వసభ సమావేశం చివరిది కావడంతో సర్వ సభ సమావేశం అయినా అనంతరం ఎంపీపీ అనిత రవి గౌడ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. అందులో భాగంగా తాండూరు ఎమ్మెల్యే బుయాని మనోహర్ రెడ్డి ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి తాండూరు మండల ఎంపీటీసీ లను ఘనంగా సన్మానించారు.

## వర్షాకాలంలో సీజన్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

● ప్రత్యేక అధికారి తాసిల్దార్ మురళీధర్



కుల్కచర్లమేజర్ న్యూస్ (జూలై 01)ః వర్షాకాలంలో వచ్చేసి సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని ప్రత్యేక అధికారి తాసిల్దార్ మురళీధర్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో వచ్చే వ్యాధుల పట్ల అధికారులు ప్రజలను అప్రమత్తం చేయాలని ఆయనతెలి పారు.ముఖ్యంగా వర్షాకాలం ప్రారంభమె ెనందున సీజనల్ వ్యాధులువచ్చే అవకాశం ఉన్నందునవ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయనఅధికారులకు సూచి ంచారు.పంచాయతీకార్యదర్శులు,వైద్య సిబ్బ ంది,ఆశా వర్క ర్లు,పారి శుద్ధ్య కార్మికులు గ్రామాల్లో పర్యటించి పారిశుద్ధ్య పనులను వేగవంత ంచేయించాలనే తెలిపారు.ప్రజలవ్యాధు లబారినప కుండా వ్యాధు అప్ర మత్తంగా ఉండాలని తెలిపారు.

# సిద్ధాపూర్ ప్రభుత్వ భూముల వ్యవహారాన్ని నిగ్గు తేల్చాలి

▶▶ గత ప్రభుత్వ హాయంలో అనేక అవకతవకలు చోటుచేసుకున్నాయి ▶▶ 342 ఎకరాల ప్రభుత్వభూమికి సంబంధించిన వ్యవహారాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తేల్చాలి ▶▶ మంత్రి పొంగులేటికి విన్నపించిన షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



కొత్తూరు, మేజర్‌న్యూస్ (జూలై 01): కొత్తూర్ మండలం సిద్ధాపూర్ గ్రామ శివారులో 342 ఎకరాల ప్రభుత్వ భూమికి సంబంధించి గత బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో అనేక అవ కతవకలు చోటు చేసు కున్నాయని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆరోపించారు. ఈ మేరకు రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని ఆయన సోమవారం కలిసి సిద్ధాపూర్ ప్రభుత్వ భూముల వ్యవహారంలో జరిగిన అన్యాయాలను మంత్రి దృష్టికి తీసుకెళ్ళినట్లు చెప్పారు. ప్రభుత్వ భూములకు తిరిగి సర్వే చేపట్టి విలువైన ప్రభుత్వ భూములను ప్రజాఅవసరాలకు ఉపయోగ పడేవిధంగా తగు చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు. ఈసందర్భంగా సిద్ధాపూర్ సర్వే నెంబర్లు 252, 278, 361లలో



మొత్తం విస్తీర్ణం 342 ఎకరాల భూమి అన్యాక్రాంతం కాకుండ చర్యలు చేపట్టి బిపిఎల్‌కు దిగువన ఉన్న పేద ప్రజలకు ఇండ్లస్థలాలు కేటాయించాలని మంత్రిని కోరినట్లు తెలిపారు. అదేవిధంగా ఈ ప్రభుత్వ భూమిలో 15 నుండి 20 ఎకరాల భూమిని ఇళ్ల స్థలాలకు, ఆట స్థలానికి కేటాయించాలని కోరినట్లు వివరించారు. తన వినతిపై స్పందించిన మంత్రి వెంటనే రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌తో ఫోన్లో మాట్లాడి సిద్ధాపూర్ ప్రభుత్వ భూములను వెంటనే సర్వే చేసి జరిగిన అన్యాయాలను నీగ్గు తేల్చాలని ఆదేశించినట్లు ఎమ్మెల్యే వీర్లపల్లి తెలిపారు.

# బీజేఎంసీలో విద్యాభివృద్ధికి చొరవ : మేయర్ మద్దెల లతాప్రేమ్‌గౌడ్



గండిపేట్, మేజర్‌న్యూస్ (జులై 01) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో విద్యార్థుల సమస్యల పరిష్కారానికి చొరవ చూపుతానని కార్పోరేషన్ మేయర్ మద్దెల లతా ప్రేమ్‌గౌడ్ అన్నారు. సోమవారం కార్పోరేషన్ పరిధిలోని తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్‌ను బీజేఎంసీ మేయర్ ఎం.లతా ప్రేమ్‌గౌడ్, డివిజన్ కార్పొరేటర్ టి.చంద్రశేఖర్, పీరంచెరువు కార్పొరేటర్ ఖాజాలతో కలిసి మేయర్ స్కూల్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా స్కూల్లో వసతులను మేయర్ పరిశీలించారు. అనంతరం మేయర్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోతుందన్నారు. అభివృద్ధితో పాటు విద్యాభివృద్ధికి చొరవతో పనిచేస్తున్నారని గుర్తు చేశారు. విద్యా రంగం అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమన్నారు. కార్పోరేషన్ పరిధిలో సైతం పాఠ శాలల్లో ఎదురవుతున్న సమస్యలను తన దృష్టికి తీసుకువ స్తే పరిష్కరించడం జరు గుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# చేవెళ్ల సీఐగా బాధ్యతలు చేపట్టిన ఎం.భూపాల్‌శ్రీధర్ డిటెక్టివ్ సీఐగా జి.రమేష్



చేవెళ్ల,మేజర్‌న్యూస్(జూలై 1) ః చేవెళ్ల నూతన సీఐగా ఎం.భూపాల్‌శ్రీధర్, చేవెళ్ల, మొయినాబాద్, షాబాద్ డిటెక్టివ్ సీఐగా జి.రమేష్, ఎస్సైగా శ్రీకాంత్‌రెడ్డి సోమవారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఈసందర్భంగా సీఐ భూపాల్‌శ్రీధర్ మాట్లాడుతూ.... శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని, అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి పెడుతానని, గంజాయి, పేకాట లాంటి వాటికి పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. చేవెళ్ల ప్రజలు శాంతిభద్రతలకు విఘాతం కల్గించొద్దని, పోలీసులతో స్నేహపూర్వకంగా కలిసిమెలిసి ఉండాలని సూచించారు. ఎక్కడైన నేరాలు జరిగినట్లు తెలిస్తే తనకు నేరుగా ఫిర్యాదు చేయాలని సూచించారు.ఇది వరకు



చేవెళ్ల సీఐగా పనిచేసి బదిలీపై వెళ్లిన సీఐ లక్ష్మారెడ్డిని చేవెళ్ల పోలీస్‌బృందం శాలువాలతో సన్మానించి వీడ్కోలు పలికారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై శ్రీకాంత్‌రెడ్డిని బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి అత్తెల్లి అనంత్‌రెడ్డి ఆధ్వర్యంలో కలిసి సన్మానించారు.

# మహేశ్వరం శ్రీ చైతన్య పాఠశాల ముందు ధర్నా- పాఠశాలను సీజ్ చేసిన అధికారులు



మహేశ్వరం, మేజర్ న్యూస్ (జూలై 1): అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ –ఏబీపీ మహేశ్వరం శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి అనుమతులులేకుండా విద్యను వ్యాపారం చేస్తు కార్పోరేట్, చైతన్య పాఠశాల యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని పాఠశాల ముందు ధర్నా చేయడం జరిగింది. ఈ సదర్భంగా ఏబీవీపీ రాష్ట్ర వర్కింగ్ కమిటి సభ్యులు కందడి శ్రీరామ్ మాట్లాడుతూ ప్రవేటు, కార్పొరేట్ పాఠశాలలో లాభార్జనే ధ్యేయంగా విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తూ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న పాఠశాల ముందు ధర్నా చేయడం జరిగింది. మండల విద్యాశాఖ అధికారులు స్పందించి పాఠశాల తరగతులను సీజ్ చేశారని. చైతన్య కార్పొరేట్ పాఠశాల పేరుతో అడ్మిషన్లు తీసుకొని ఎలాంటి అనుమతి లేకుండా పాఠశాల ను ప్రారంభించారని విద్యాశాఖ అధికారులు స్పందించి ఒక సారి సీజ్ చేసినా కూడ లెక్కా చేయకుండా మళ్ళీ తెరిచారని, సేవా దృక్పథంతో నడవాల్సిన పాఠశాలలు వ్యాపార కేంద్రం గా మారుతున్నాయని, మహేశ్వరం మండల కేంద్రంలో ఉన్న పాఠశాల ఎలాంటి అనుమతులు లేకున్నా అడ్మిషన్లు తీసుకొని పాఠశాలను కొనసాగిస్తున్నారు . వ్యాపారమే ద్యేయంగా మారిన పాఠశాల యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని వారిపై క్రిమినల్ కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఏబీవీపీ ఉద్యమాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు... ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి జమాల్ పూర్ రాఘవేంద్ర టౌన్ జాయింట్ సెక్రెటరీ రాజేష్ నగర నాయకులు సిద్దు ప్రవీణ్ ,అభిలాష ,లఖాన్ ,నవీన్,సయీద్ ,శ్రీకాంత్ ,దుర్గ, ప్రసాద్ ,ప్రణీత్,రోహిత్,చరణ్ పాల్గొన్నారు.

# అమ్మ జన్మనిస్తే.. ఆపద కాలంలో వైద్యులు పునర్జన్మనిస్తారు

– ఎమ్మార్పీఎస్ నందిగామ మండలాధ్యక్షులు అశోక్



నందిగామ, మేజర్‌న్యూస్ (జూలై 01): అమ్మ జన్మనిస్తే ఆపదకాలంలో వైద్యులు పునర్జన్మనిస్తారని ఎమ్మార్పీఎస్ నందిగామ మండలాధ్యక్షులు చెన్నగల్ల అశోక్ అన్నారు. వైద్యవృత్తి పవిత్రమైనదని, కార్పొరెట్, ప్రైవేటు ఆసుపత్రుల నిర్వాహకులు ధనార్జనతో కాకుండ సామాజికదృక్పధంతో పేదలకు సేవలందించాలని ఆయన కోరారు. నందిగామ మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం ఎమ్మార్పీఎస్ నందిగామ మండలాధ్యక్షులు అశోక్ స్థానిక మారుతి షోరూం బృందం కొనింటి సాయిరాం, కావలి శ్రీకాంత్, కావలి మనోహర్, ఆసుపత్రి వైద్యులు, సిబ్బందితో కలిసి కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజారోగ్యపరిరక్షణలో వైద్యులు, సిబ్బంది చేస్తున్న కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నందిగామ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి డాక్టర్ అనమ్‌నజం, అమృత సూపర్‌వైజర్ రాజశేఖర్‌నాయక్, ఫార్మాసిస్ట్ యాదగిరి, ల్యాబ్ టెక్నీషియన్ స్వరూప, ఏఎన్ఎం జేతున్ బి తదితరులు పాల్గొన్నారు.

## సమాజంలో డాక్టర్‌గా పనిచేయడం సంతోషంగా ఉంది..



మణికొండ, మేజర్ న్యూస్(జులై 01)ః డాక్టర్‌గా సమాజంలో పని చేయడం ఎంతో సంతోషంగా ఉందని డాక్టర్ ప్రభావతి అన్నారు. సోమవారం డాక్టర్స్ డే సందర్భంగా మణికొండ మున్సిపల్‌లోని గడప గడపకు సేవలందిస్తున్న డాక్టర్ ప్రభావతి సేవలను గుర్తించి లోటస్ స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు ప్రభావతికి చిరు సత్కారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా భూమి హస్పిటల్ చైర్మన్ రవికుమార్ మూడభూషి ఆధ్వర్యంలో విద్యార్థులకు నేటి సమాజంలో డాక్టర్ పాత్ర మరియు వారి సేవల గురించి విద్యార్థులకు వారి వారి భాషలో తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# రక్తదానం....మరొకరికి ప్రాణదానం

**కోటి విధ్యా స్కూల్ లో రక్తదాన శిబిరం నిర్వహించిన సచిన్ సోనీ**



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూలై 01):ప్రతి ఒక్కరు మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయడం వల్ల సదరు వ్యక్తి ఆరోగ్యంగా ఉండడం తోపాటు, ప్రమాదకర పరిస్థితుల్లో మరొకరికి ప్రాణదానం చేసిన వారవుతారని కోటి విద్య స్కూల్ చైర్మన్ దామోదర్ సచిన్ సోనీ అన్నారు.సోమవారం డాక్టర్ల దినోత్సవం సందర్భంగా కోటి విద్య స్కూల్ చైర్మన్ దామోదర్ సచిన్ సోనీ ఆధ్వర్యంలో కోటి విద్య స్కూల్ ఆవరణలో రక్తదాన శిబిరం నిర్వహించారు.అందులో భాగంగా శ్రీరామ కాలనీకి చెందిన 161 మంది స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేశారు.ఈ సందర్భంగా సచిన్ సోనీ మాట్లాడుతూ.గత మూడు సంవత్సరాలగా కొన్ని స్వచ్ఛంద సంస్థలతో కలిసి కోటి విద్య స్కూల్ ఆవరణలో రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నామన్నారు. మనిషి దినచర్య సక్రమంగా జరగాలంటే రక్త ప్రసరణ ఎంతో అవసరం అన్నారు. సకాలంలో రక్తం అందక చనిపోతున్న వారు ఎందరో ఉన్నారన్నారు. అత్యవసర చికిత్సలు, క్లిష్టమైన ప్రసవాల సమయంలో రక్తం ఎంతో అవసరమవుతుందన్నారు. సరైన అవగాహన లేనందున రక్తదానం చేసేవారి సంఖ్య తగ్గిపోయిందన్నారు. రక్తదాతలు ముందుకొస్తే ఎన్నో ప్రాణాలను కాపాడుకోవచ్చని సూచించారు. కొన్ని స్వచ్ఛంద సంస్థలు ముందుకొచ్చినప్పటికీ,వీటి గురించి తెలియకపోవడంతో ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో గాంధీ హాస్పిటల్ డాక్టర్లు,స్వచ్ఛంద సంస్థలు, రంగారెడ్డి జిల్లా బిజెపి ఎగ్జిక్యూటివ్ మెంబర్ శాంత్ కుమార్, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

# గ్రామాలలో ప్రత్యేక అధికారుల పర్యవేక్షణ కరువు

▶▶ పంచాయతీలలో సమస్యలపై దృష్టి పెట్టండి ▶▶ చిట్టచివరి సర్వసభ్య సమావేశంలో ఎంపీటీసీల సూచన.

▶▶ ఐదేళ్ల కాలంలో ఆదరించిన ప్రజలకు, సహకరించిన అధికారులకు ధన్యవాదాలు





కందుకూరు, మేజర్ న్యూస్ (జూలై 01) గ్రామపంచాయతీలో అధికారుల పరిపాలన కొనసాగుతుందని, వాటిపై ప్రత్యేక అధికారులు పర్యవేక్షణ కొరవడిందని గ్రామాలలో సమస్యలు స్వాగతం పలుకుతున్నాయని ఎంపీటీసీలు సర్వసభ్య సమావేశంలో వెల్లడించారు.సోమవారం కందుకూరు మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మంద జ్యోతి అధ్యక్షతన సర్వసభ్యసమావేశం నిర్వహించారు. ఎంపీటీసీల పదవీకాలం ఐదు సంవత్సరాలుపూర్తయిన సందర్భంగా చిట్ట చివరి సమావేశం నిర్వహించారు.గ్రామాల్లో బెల్ట్ షాపులు, విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు, అక్కడక్కడడ్రగ్స్ ఆనవాలు ఉన్నట్లు, తెలుస్తోందని, ఎక్సైజ్ శాఖ వారు పూర్తి బాధ్యతగా పనిచేయాలని ఎంపీపీ మంద జ్యోతి పాండు, వైస్ ఎంపీపీ గంగులశమంత ప్రభాకర్ రెడ్డి అన్నారు. సభలో పలుఅంశాలపై వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు సమావేశంలోమాట్లాడారు. ఎక్సైజ్ శాఖ ఎస్సై శ్రీనివాస్ మాట్లాడుతూ.. గ్రామాలలో బెల్ట్షాపులు లేకుండా కట్టుదిట్టం చేశామని తెలిపారు. లేమూరు ఎంపీటీసీమంచాల యాదయ్య మాట్లాడుతూ మా గ్రామములో బెల్ట్ షాపు లలోమద్యం అమ్మకాలు జోరుగా కొనసాగుతున్నాయని, మీరు ఏం చర్యలుతీసుకుంటున్నారని ప్రశ్నించారు. గ్రామాలలో డ్రగ్స్ అమ్మకాలుఅక్కడక్కడ జరుగుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని చెప్పారు.ఈలాంటివి జరగకుండా చూసుకోవాలని సూచించారు. చిన్నపిల్లలపైనిగా పెట్టాలని భవిష్యత్తు తరాలకు రక్షణ కోసం కృషి చేయాలనిపలువురు సభ్యులు కోరారు. ఎంపీపీ మంద జ్యోతి, వైఎస్ ఎంపీపీగంగుల శమంత మాట్లాడుతూ ఎక్సైజ్ శాఖ వారు గ్రామాలలోపర్యవేక్షించాలని డ్రగ్స్ ఆనవాళ్లు లేకుండా కట్టుదిట్టం చేయాలనికోరారు. జాతీయ ప్రజా పంపిణీ, రెవెన్యూ కార్యక్రమాలపై సమీక్షఅంశంపై ప్రేమ్ కుమార్ మాట్లాడుతుండగా, ఆర్డీవో స్థాయి, లేదాతహసిల్దార్ సర్వసభ్య సమావేశంలో పాల్గొని సభ్యులు అడిగినప్రశ్నలకు సమాధానం చెప్పాలని సభ్యులు కోరారు. ప్రజల కోసంఅడిగేటువంటి సమస్యల పరిష్కారం కోసం వినాల్సి ఉంటుందన్నారు.ఐదు సంవత్సరాలు పూర్తయినా అధికారులు ఒక్కరు కూడా సరిగాస్పందించడం లేదన్నారు. ప్రభుత్వం నూతనంగా మండలంలోని మీర్ ఖాన్ పేట్, లేమూర్, పులిమామిడి గ్రామాలలో నూతనంగా మీ సేవ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నారని ఇంటర్ పూర్తయిన, మహిళా సంఘం సభ్యురాలయుండిదరఖాస్తు చేసుకోవాలని ఏపీఎం కవిత కోరారు. ఇరిగేషన్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ఇంజనీర్ ఎండి హబీబ్ ఆ శాఖపై మాట్లాడుతూ చెరువు కుంటలువాగులు వంకలు సైతం కాపాడుతున్నారని తెలిపారు. కొన్ని గ్రామాలలోమట్టి తవ్వకాలు ఎక్కువగా ఉన్నాయని, అరికట్టడంలో విఫలంచెందారని సభ్యులు అన్నారు. కొత్తగూడ సున్నం చెరువు పగుళ్లుఏర్పడ్డాయని ఇరిగేషన్ అధికారులు ఏమి చేస్తున్నారని సభ్యులు ప్రశ్నించారు. త్వరలోనేపర్యవేక్షించి సున్నం చెరువు కట్ట పగుళ్లు లేకుండా చూస్తాం అన్నారు.రోడ్డు రవాణా సంస్థ కార్యక్రమాలపై అధికారి సతీష్ రెడ్డి మాట్లాడుతూ... రోడ్ల సమస్యలు తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ సందర్భంగావైస్ ఎంపీపీ గంగుల శమంత, ఎంపీటీసీ సురేష్ మాట్లాడుతూనేదునూరు నుండి బాచుపల్లి వెళ్లే రోడ్డు పనులు 200 గజాల దూరంపెండింగ్ లో ఉందని వెంటనే మరమ్మత్తులు చేయాలని కోరారు. కనీసంరోడ్డుపై మట్టి పోసి వాహనదారులు, గ్రామస్తులు ప్రమాదాలకు గురికాకుండా చూడాలని సభా దృష్టికి తీసుకువచ్చారు. అధికారి సతీష్ రెడ్డిమాట్లాడుతూ రోడ్డు కోర్టులో కేసు నమోదు చేశారని గ్రామపంచాయతీతరఫున రోడ్డు వేసుకోవాలని సూచించారు.మండల కేంద్రం పందుల బెడదా ఉందని ఎంపీటీసీ రాజశేఖర్ రెడ్డి సభ దృష్టికి తీసుకువచ్చారు మండలంలోని పలు గ్రామాలలో కోతులు విహారం ఎక్కువైందని వాటిని అరికట్టాలని సభ్యులు కోరారు. 20 అంశాలపై సంబంధితఅధికారులు సభలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సరిత, సొసైటీచైర్మన్ దేవరశెట్టి చంద్రశేఖర్, ఎంపీటీసీలు రాజశేఖర్ రెడ్డి, రాజమ్మ,ఎల్లారెడ్డి, ఎల్మటి లక్ష్మి,తాంద్ర ఇందిర, సురమోని లలిత, బొక్క జ్యోతి,కాకి రాములు, మంచాల యాదయ్య, బక్క మల్లేష్, అచ్చున పద్మ, గుండాల సురేష్పాల్గొన్నారు.ఈనెల 4 తారీఖున ఎంపీటీసీలకు సన్మాన కార్యక్రమం ఎంపీడీవో సరిత.ఈ నెల నాలుగు తారీఖున ఎంపీటీసీల కు సన్మాన కార్యక్రమంఉంటుందని ఎంపీటీసీలు, అన్ని శాఖల అధికారులు సకాలంలో పాల్గొనివిజయవంతం చేయాలని కోరారు. ఎంపీటీసీల పదవీకాలం ఐదుసంవత్సరాలు పూర్తయిన సందర్భంగా చిట్ట చివరి సమావేశం ఉంటుందని తెలిపారు.

## బీజేఎంసీలో హోర్డింగ్‌ల బోర్డుల కేటాయింపుల భారీ అవినీతి

**– నిందితులపై చర్యలు తీసుకునేలా చూస్తాం**

**– డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి వెల్లడి**



గండిపేట్, మేజర్‌న్యూస్ (జులై 01) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్‌లో హోర్డింగ్ బోర్డులలో మాజీ మేయర్ అవినీతికి పాల్పడ్డారని కార్పోరేషన్ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి ఆరోపించారు. ఈ మేరకు సోమవారం ఆయన మాట్లాడుతూ.. హోర్డింగ్ బోర్డుల ఏర్పాటులో అవకతవకలు ఒక్కొక్కటి బయటకు వస్తుందన్నారు. కార్పోరేషన్ పరిధిలోని బీజాపూర్ హైవేపై ఏర్పాటు చేసిన హోర్డింగ్‌ల కేటాయింపుల్లో ఒకే వ్యక్తికి 8 హోర్డింగులు ఇవ్వడం పట్ల ఆయన అ భ్యంతరం తెలిపారు. ఈ హోర్డింగ్‌ల కోసం చాలా మంది దరఖాస్తు చేసుకున్నా మాజీ మేయర్ బినామీ అనిల్‌గౌడ్ అనే వ్యక్తికి ఈ హోర్డింగ్‌లు కేటాయించినట్లు తెలిపారు. విషయంపై పూర్తి స్థాయి విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామని, అవసరమైతే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని వెల్లడించారు.

## ఘనంగా సీతారాం దూళిపాళ జన్మదిన వేడుకలు



మణికొండ, మేజర్ న్యూస్(జులై 01)ః విశాల హృదయుడు అందరికి ఆప్తుడు ది సిటిజన్స్ కౌన్సిల్ అధ్యక్షులు సీతారాం దూళిపాళ జన్మదినం పురస్కరించుకొని మణికొండ మున్సిపల్‌లోని పలువురు నాయకులు, స్థానికులు అభిమానులు కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి, మున్సిపల్ బిఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ రామక్రిష్ణారెడ్డి, కౌన్సిల్ ఉపాధ్యాక్షులు అందె లక్ష్మణ్‌రావు, ముఖ్యకార్యదర్శి షేక్ ఆరిఫ్ మహమ్మద్, కార్యదర్శి ఉపేంద్రనాథ్‌రెడ్డి, కోశాధికారి దిలీప్‌కక్కడ, సభ్యులు రామసుబ్బారెడ్డి, మాజీ ఎంపి.పి. తలారీ మల్లేష్ నాయకులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## కొప్పుల రాములుగౌడ్ కుటుంబానికి గాదెమోని కుటుంబీకుల ఆర్థికతోడ్పాటు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూలై 01): మాడ్గుల మండలం ఇర్విన్ గ్రామానికి చెందిన కొప్పుల రాములుగౌడ్ ఇటీవలే గుండెపోటుకు గురై మృతిచెందాడు. ఈ మేరకు సోమవారం మృతుడి నివాసంలో నిర్వహించిన కార్యక్రమానికి ఇర్విన్ మాజీ సర్పంచ్ గాదెమోని యాదయ్యగౌడ్, తాజా మాజీ వార్డుసభ్యులు గాదెమోని మల్లేష్‌గౌడ్, యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షులు గాదెమోని దళపతిగౌడ్, గాదెమోని కుటుంబీకులు హాజరై రాములుగౌడ్ చిత్రపటం వద్ద నివాళులర్పించారు. అనంతరం రాములుగౌడ్ కుటుంబీకులను పరామర్శించి గాదెమోని కుటుంబీకుల ఆధ్వర్యంలో 20వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని మృతుడి కుమార్తెకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గాదెమోని కుటుంబీకులు జంగయ్యగౌడ్, నరేష్‌గౌడ్, చందుగౌడ్, మల్లేష్‌గౌడ్, దళపతిగౌడ్, మురళిగౌడ్, గణేష్‌గౌడ్, రాఘవేందర్‌గౌడ్, గ్రామస్థులు బిక్షపతి, రాజు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**మాజీ సర్పంచ్ గోపాల్ రెడ్డి**



చేవెళ్ల, మేజర్ న్యూస్ (జూలై 1)గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తున్న ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పామేన మాజీ సర్పంచ్ దావల్ గారి గోపాల్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని పామేన గ్రామంలో సోమవారం పట్నం మహేందర్ రెడ్డి ఆసుపత్రి సహకారంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ...పేద ప్రజలను దృష్టిలో ఉంచుకొని గ్రామీణ ప్రాంతాల్లో వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గ్రామంలో ఏర్పాటు చేసిన శిబిరంలో అన్ని రకాల రోగాలకు వైద్య పరీక్షలు చేయడం జరుగుతుందన్నారు. వైద్యులు ఇచ్చిన సూచనలు, సలహాలు తప్పకుండ పాటించి మందులు వాడితేనె రోగాలు నయమవుతాయన్నారు. గ్రామ ప్రజలు ఇంటిపరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ సరళవిజయ్ కూమర్, నాయకులు ఎర్ర గోపాల్, కృష్ణారెడ్డి, బాబు,మేడిపల్లి కృష్ణ, కారోబార్ ప్రశాంత్, కొమురయ్య, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## రాంనుంతల ఉపాధిహామి ఫిల్డ్ అసిస్టెంట్‌కు షోకాజ్ నోటీసు



ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (జూలై 01): ఆమనగల్లు మండలం రాంనుంతల గ్రామపంచాయతిని సోమ వారం ఎంపిడిఓ కుసుమ మాధూరి సంద ర్శించారు. ఈసం దర్భంగా గ్రామ పంచాయతి పరిధిలో మహత్మాగాంధీ జాతీయ ఉపాధిహామి పథకం ద్వారా చేపడుతున్న మొక్కల పెంపకానికి సంబంధించిన గోతులు నిర్ణీత కొలతలతో లేకపోవడాన్ని కొలతలు వేసి గుర్తించి ఉపాధిహామి క్షేత్రసహాయకుడు అందుబాటులో లేకపోవడంతో ఆమె ఫోన్‌చేయగా ఎఫ్.ఏ ఫోన్ స్విచ్చాఫ్ ఉండడంతో ఎంపిడిఓ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ప్రభుత్వం అందజేసిన సిమ్‌ను స్విచ్చాఫ్ చేసివుంచి విధులపట్ల అలసత్వం చూపిన రాంనుంతల ఫీల్డ్ అసిస్టెంట్‌కు షోకాజ్ నోటీసు జారిచేస్తున్నట్లు ఆమె వెల్లడించారు.గ్రామాన్ని సందర్శించిన సమయంలో ఎంపిడిఓ వెంట ఏపిఓ మాధవరెడ్డి, సిబ్బంది ఉన్నారు.

## గురుకులలో పార్ట్ టైం ఉద్యోగాలకు సంప్రదించండి

**చైతన్యపురిలో ఇంటర్వ్యూ ప్రిన్సిపల్ కూకుంట్ల యాదయ్య**

యాచారం మేజర్ న్యూస్ (జులై 01): తెలంగాణ గురుకుల సాంఘిక సంక్షేమ గురుకుల లో పార్ట్ టైం టీచర్ ఉద్యోగాలకు జూలై 2న చైతన్య పురిలో సర్ ఉన్నారు కళాశాల లో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నారు. ఆర్, సి, ఓ, కె నాగ కళ్యాణి ఒక ప్రకటనలో తెలిపారు . ఆసక్తి కలిగి ఉపాధ్యాయులు పూర్తి బయోడేటా తో సంప్రదించాలని, సరూర్ నగర్ మెట్రో పిల్లర్ నెంబర్ 1570 , ఎదురుంగ ఉన్న సరూర్నగర్ కళాశాలలో ఉదయం 10 గంటలకు హాజరుకావాలని ప్రిన్సిపల్ యాదయ్య తెలిపారు.

## డాకు భగత్ దాదాకు టిపిసిసి సభ్యులు, గిరిజన సంఘాల నేతల పూజలు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూలై 01): మాడ్గుల మండల కేంద్రం సమీపంలోని గుట్టవద్ద ఉన్న డాకు భగత్ దాదా ఆలయాన్ని సోమవారం టిపిసిసి సభ్యులు ఆయిల్ల శ్రీనివాస్‌గౌడ్, గిరిజన సంఘాల నాయకులు సందర్శించారు. ఈసందర్భంగా వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండి ప్రజలంతా సుఖసంతోషాలతో విరాజిల్లాలని ఆకాంక్షింస్తూ పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో భగత్ కె. రాందాస్‌నాయక్, కె. రెడ్యనాయక్, జవహర్‌లాల్‌నాయక్, దూద్యనాయక్, హీరాసింగ్ నాయక్, తులసీరాంనాయక్, స్టాలిన్, కిషన్, మురళి, చిన్న పరంసింగ్, చందర్, సునిల్‌కుమార్, భవాని శంకర్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# యువత వ్యాపారం వైపు మొగ్గు చూపడం హర్షనీయం

- దోమ సంతోష్ జనరల్ స్టోర్ ప్రారంభించిన సర్కిల్ ఇన్స్పెక్టర్
- ఉపాధి అవకాశాలు కల్పించమని సూచన
- వికారాబాద్ పట్టణ సీఐ నాగరాజు



షాప్‌ను ప్రారంభిస్తున్న సీఐ నాగరాజు

వికారాబాద్, మేజర్‌న్యూస్ (జులై 01)ః యువత వ్యాపారం వైపు మొగ్గు చూపడం హర్షణీయమని వికారాబాద్ పట్టణ సీఐ నాగరాజు అన్నారు. ఓ వార్త పత్రికకు చెందిన వికారాబాద్ జిల్లా రిపోర్టర్, వీరశైవ యువదళ్ అధ్యక్షుడు దోమ సంతోష్ వికారాబాద్ పట్టణంలోని రైతు బజార్ ఎదురుగా జనరల్ స్టోర్ ఏర్పాటు చేశారు. ఈ దుకాణానికి సోమవారం వికారాబాద్ పట్టణ సీఐ నాగరాజు ముఖ్యఅతిథిగా హాజరై, రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత వ్యాపారం వైపు మొగ్గుచూపడం హర్షనీయమని కొనియాడారు. ఇతరులకు ఉపాధి కల్పించే విధంగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్, వికారాబాద్ వీరశైవ సమాజం అధ్యక్షులు కోషిగి విజయ్ అప్ప, కార్యవర్గ సభ్యులు బిచ్చప్ప, సి.విజయ్, వీరేశం, చెక్క వీరన్న, కేటి సంగప్ప, బుగ్గ రామలింగేశ్వర స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ ఆత్మలింగం, తెలంగాణ ఉద్యమకారులు జొన్నల రవిశంకర్, సురేష్, బీఆర్ఎస్ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజేందర్ గౌడ్, యూత్ కాంగ్రెస్ వికారాబాద్ అసెంబ్లీ ప్రెసిడెంట్ సంతోష్ గౌడ్, బీజేవైఎం నాయకులు సాయి కృష్ణ ముదిరాజ్, డిప్యూటీ డిఎంహెచ్ఓ జీవరాజ్, పాత్రికేయ మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యాల పరిష్కారానికి కృషి

- పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(జులై 01) : ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నామని పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధి అన్నోజిగూడలో సోమవారం మార్నింగ్ వాక్‌ల కుమ్మరి బస్తీ, గాయత్రి గుడి వీది, సాయి నగర్‌లతో పాటు కాలనీలలో పర్యటించి ప్రజల నుండి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ మేరకు ప్రజల నుండి తాగునీటి పైపు లైన్, డ్రైనేజీ, సీసీ రోడ్లు పనులు చేపట్టాలని కోరగా దశలవారిగా సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. మున్సిపాలిటీలో మౌలిక సదుపాయల కల్పనకు పెద్ద పీటవేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ ఏఈ మహిపాల్, వర్క్ ఇన్స్‌ఫెక్టర్ రంగ నాయకులు, సూపర్ వైజర్ గాంధారీ అశోక్, మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మార్నింగ్ వాక్‌లో సమస్యలు తెలుసుకుంటున్న చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి.

# ప్రజావాణికి ఆరు ధరఖాస్తులు



దోమ, మేజర్‌న్యూస్ (జులై 01)ః తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమంలో భాగంగా ప్రజావాణి కార్యక్రమంలో సోమవారం నాడు మండల ప్రజా పరిషత్ కార్యాలయం దోమ నందు ప్రజావాణి కార్యక్రమంలో సోమవారం రోజు ప్రజావాణి కార్యక్రమంలో ఆరుగురు లబ్ధిదారుల ద్వారా దరఖాస్తులను స్వీకరించబడే సంబంధిత శాఖలకు తదుపరి చర్యలపై సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మహేష్ బాబు, తాసిల్దార్ పురుషోత్తం, ఎంఈఓ హరిచంద్ర, మెడికల్ ఆఫీసర్ రజని, అగ్రికల్చర్ అధికారి ప్రభాకర్ రావు, ఎంపీఓ సోమలింగం, ఏపీవో దస్తయ్య, ఏఈ గ్రేట్ కిరణ్ సూపర్వైజర్ పద్మ, ఏపిఎం సురేష్,తదితర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా ఇసుక రవాణా చేస్తే చర్యలు తప్పవు

- తహసిల్దార్ పురుషోత్తం



దోమ, మేజర్‌న్యూస్ (జులై 01)ః ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే చర్యలు తప్పవని దోమ తాసిల్దార్ పురుషోత్తం హెచ్చరించారు. సోమవారం దోమ మండల పరిధిలోని దిర్సంపల్లి గ్రామంలో నిబంధనలకు విరుద్ధంగా నిల్వ ఉంచిన ఇసుకను రెవెన్యూ అధికారులు దాడులు జరిపి పట్టుకున్నారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ... నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే చట్టపరమైనటువంటి చర్యలు తీసుకుంటామని, ఇసుక రవాణాకు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని అన్నారు. దాడుల్లో పట్టుబడిన ఇసుకను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

# ప్రభుత్వం రైతు భరోసా సాయాన్ని పెంచాలి

- పిఏసిఎస్ చైర్మెన్ సత్యానారాయణ రెడ్డి



షమావేశంలో మాట్లాడుతున్న పిఏసిఎస్ చైర్మెన్‌సత్యానారాయణరెడ్డి

దారూర్, మేజర్ న్యూస్ (జూలై 01)ః :మండల కేంద్రంలోని రైతు వేదికలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో సోమవారం రైతు భరోసా పై అభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సమావేశాన్ని జిల్లా సహకార అధికారి ఆదేశాల మేరకు నిర్వహించారు. మండల రైతులు రైతు భరోసా పై నిర్వహించే అభిప్రాయ సేకరణలో పాల్గొని తమ అభిప్రాయాలను తెలిపారు. ఈ సందర్భంగా పిఏసిఎస్ చైర్మెన్ సత్యానారాయణ రెడ్డి మాట్లాడుతూ రైతుల అభిప్రాయం అడగడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. పంట సాగు చేసి రైతులందరికీ రైతు భరోసా ఇవ్వాలని అన్నారు. రైతు భరోసా పెట్టుబడిని పెంచి ఇవ్వాలని ఆయన అన్నారు. తమ పొలంలో రైతులు ఏ పంట సాగు చేస్తున్నారో అదే పంటను నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్, అసిస్టెంట్ కోఆపరేటివ్ రిజిస్టర్ విక్రమ్,సీఈఓ నర్సిములు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న రైతులు

# పెట్టుబడి సన్న చిన్న కారు రైతులకే

- మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు కె.రాజిరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న సర్పంచ్‌ల సంఘం మాజీ అధ్యక్షులు రాజిరెడ్డి

దోమ, మేజర్‌న్యూస్ (జులై 01)ః పెట్టుబడి సహాయం చిన్నసన్న కారు రైతులకు వర్తింప జేసీ పెద్ద రైతులకు ఎరువులు విత్తనాల పంపిణీ తదితర పరికరాల పై రాయితీలు కల్పిస్తే బాగుంటుందేమో నని దోమ మండల సర్పంచుల సంగం అధ్యక్షులు కె. రాజిరెడ్డి అభిప్రాయపడ్డారు. సోమవారం దోమ మండల కేంద్రం రైతు వేదికలో రైతు బరోసా ఆర్థిక సహాయం సీలింగ్ పై జరిగిన రైతుల అభిప్రాయ సేకరణలో మాట్లాడారు ప్రతి సీజన్లో సాగు భూమిని పరిశీలించి సహాయం అందించడం సాధ్యమయ్యేపని కాదన్నారు. ప్రభుత్వాలు మారిన రైతు కు అందే సాగు సహాయాన్ని విత్తే సమయంకు అందిన్చాలని కోరారు ఈ వేదిక రైతు భరోసా పతకానికి సీలింగ్ కోసం ఏర్పాటు చేసినందున ఎవరికివ్వలి ఎవరికివొద్దు అనే అంశాలపై ప్రభుత్వం చూసుకుంటుంది అన్నారు పెంచిన బరోసా వెంటనే అమలు చేసి పది పదిహేను రోజుల్లో పంపిణీ చేయాలని ఒక కుటుంబంలో నలుగురు పేర్ల మీద భూములు ఉన్న వ్యవసాయం చేస్తే సాగు చేసిన వారికి అన్నీ రకాల సహాయం అందించాలని కోరారు నాబార్డ్ నామ్స్ స్వామి నాథన్ కమిషన్ సూచనల ప్రకారం రైతులకు వ్యవసాయ రుణాలు సేవలు సూచనలు అందడం లేదన్నారు.

# వైద్యులు దైవ సమానులు

- నవీన ఆదర్శ పాఠశాలలో డాక్టర్స్ డే



నవీన ఆదర్శ పాఠశాలలో డాక్టర్ బీదన్ చంద్రరాయ్ చిత్రపటానికి నివాళ్లు అర్పిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

కొడంగల్, మేజర్ న్యూస్ (జులై 1): ప్రాణం పోసే వైద్యులు దైవ సమానులని, అలాంటి వారిని గౌరవించుకోవడం మన బాధ్యత అని ప్రిన్సిపాల్ డివి.నరేశ్‌రాజ్ అన్నారు. జాతీయ డాక్టర్స్ డేను పురస్కరించుకొని సోమవారం నవీన ఆదర్శ ఉన్నత పాఠశాలలో డాక్టర్ బీదన్ చంద్రరాయ్ చిత్రపటానికి విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి నివాళులు అర్పించారు. సమాజానికి నిసార్థ సేవలు అందించే ఉపాధ్యాయులు, వైద్యులకు ప్రతీ ఒక్కరూ రుణపడి ఉంటారని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యవస్థాపకులు డి.వెంకటయ్య, వైస్ ప్రిన్సిపాల్ సంతోష, ఉపాధ్యాయులు అరుణ, సంగీత, అరుణ జ్యోతి, నాజియా, ఫాతీమా, గౌసియా, మేరాజ్ బేగం, శకుంతల, నాగేంద్రమ్మ, మహేందర్, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ కళాశాల ఏర్పాటుకు సహకరించాలి

- సర్వే నెం.19లో గల రైతులతో ఆర్డీవో సమావేశం



తహసీల్దార్ కార్యాలయంలో రైతులతో మాట్లాడుతున్న ఆర్డీవో శ్రీనివాస్‌రావు

కొడంగల్, మేజర్ న్యూస్ (జులై 1): మెడికల్ కళాశాల ఏర్పాటులో భాగంగా భూ సేకరణకు రైతులు సహకరించాలని తాండూర్ ఆర్డీవో శ్రీనివాస్‌రావు తెలిపారు. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో అప్పాయిపల్లి శివారులోని సర్వే నెం.19లో గల అసైన్డ్ రైతులతో ఆర్డీవో శ్రీనివాస్‌రావు, కొడంగల్ ఏరియా డెవలప్ మెంట్ ఆథారిటీ ప్రత్యేక ఆధికారి కె.వెంకట్‌రెడ్డి, తహసీల్దార్ బీ.విజయ్‌కుమార్ సమావేశం నిర్వహించారు. సర్వే నెం.19లో గల భూ నిర్వాసితులకు ఎకరాకు రూ.10 లక్షలు పరిహారం, కుటుంబంలో ఒకరికి ఉద్యోగంతో పాటు ఇంటి నిర్మాణం కోసం వంద గజాల స్థలాన్ని కేటాయిస్తామని తెలిపారు. మెడికల్ కళాశాల ఏర్పాటులో భాగంగా చేపడుతున్న భూ సేకరణలో ఇప్పటికే పలుమార్లు రైతులతో చర్చలు జరపగా సమస్య కొలిక్కి వచ్చినట్లు అధికారులు తెలిపారు. సమావేశంలో రెవెన్యూ అధికారులు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి షాధీముబారక్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి


చెక్కులను అందజేస్తున్న దృశ్యం



తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (జులై 01)ః తాండూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తాండూర్ మండలం వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు సోమవారం క్యాంపు కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని పేర్కొన్నారు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన అనంతరం మహిళలకు పెద్దపీట వేస్తుందని సూచించారు ఆరు గ్యారెంటీ పథకాలలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. అంతే కాకుండా రైతులకు సంపన్న వర్గాలకు అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రవీందర్ గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శ్రీనివాస్ వడ్డే, మిట్ట భాను పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల యూత్ ప్రెసిడెంట్ జగదీష్, మాజీ సర్పంచ్ ఇస్మాయిల్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ మల్లప్ప,మల్కాపూర్ గ్రామానికి చెందిన ఎంపీటీసీ రవి సింధు, మల్కాపూర్ గణేష్ సొసైటీ మాజీ ఉపాధ్యక్షులు పండరి, మాజీ ఎంపిటిసి రఘు నాథ్ రెడ్డి, ఇనుగుర్తి గ్రామానికి చెందిన శ్రీనివాస్ గౌడ్, ప్రవీణ్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు హర్షవర్ధన్ రెడ్డి మహేశ్వర్ రెడ్డి, కోతి గోపాల్, రాము చెంగో ల్,కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు. మొత్తం 192 మంది లబ్దిదారులకు కోటి 96 లక్షల 22 వేల 736 రూపాయల చెక్కులను పంపిణీ చేశారు.

# ఘనంగా " డాక్టర్స్ డే" వేడుకలు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్(జులై,1): ప్రపంచ వైద్యుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.సోమవారం జిల్లాలోని ఈసిఎల్ స్వాగత గ్రాండ్ హెూటల్ లో జాతీయ వైద్య దినోత్సవం వేడుకలు జిల్లాలోని ప్రాథమిక/ పట్టణ ఆరోగ్య కేంద్రాలు, బస్తీ/ పల్లె దవాఖాన వైద్యాధికారులతో కలసి నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు వైద్యులను సన్మానించారు.మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా వైద్య ఆరోగ్యశాక అధికారి, డా: టి. రఘునాథ్ స్వామి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ...పవిత్రమైన వైద్య వృత్తిలో ఉన్న ప్రతి ఒక్కరికీ డాక్టర్స్ డే సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ప్రాణాంతక కరోనా మహమ్మారి మానవాళిపై విరుచుకుపడ్డప్పుడు డాక్టర్లు చేసిన సేవలు విస్మరించలేనివి అని, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలో చాలామంది వైద్యులు కరోనా బారినపడిన విషయాన్ని గుర్తుచేశారు.డాక్టర్లు తమ దగ్గరకు వచ్చిన రోగులపట్ల ప్రత్యేక శ్రద్ధను చూపించాలి అని తెలిపారు.అదే విధంగా రోగులు సైతం వైద్యులపట్ల బలమైన విశ్వాసాన్ని కలిగి ఉండాలి అని అటు వైద్యులు, ఇటు రోగులు పరస్పరం గౌరవపూర్వకమైన భావనను పెంపొందించుకోవాలని పేర్కొన్నారు. దురదృష్టవశాత్తూ ఇటీవలి కాలంలో వైద్యులపైనా, ఆసుపత్రులపైనా దాడులు చోటు చేసుకొంటున్నాయని అన్నారు. ఇటువంటి అవాంఛనీయమైన ఘటనల నుంచి రక్షణ అవసరమని వైద్య నిపుణులు విన్నవించారు.ఇంతటి చక్కటి కార్యక్రమాన్ని నిర్వహించిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.టి. రఘునాథస్వామి ప్రతి వైద్యాధికారికి అభినందనలు తెలిపారు.అనంతరం వైద్యులు ఘనంగా జిల్లా వైద్యాధికారికి ఘనంగా సన్మానం చేశారు.

# అంకిత సంస్థ సేవలు అభినందనీయం

- విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలి
- పరిగి సీఐ శ్రీనివాస్

సమావేశంలో మాట్లాడుతున్న పరిగి సిఐ శ్రీనివాస్




కాళ్ళాపూర్ విద్యార్థులతో పరిగి సిఐ శ్రీనివాస్, సంస్థ ప్రతినిధులు

పరిగి మేజర్ న్యూస్ (జులై 01)ః అంకిత స్వచ్ఛంద సంస్థ సేవలు అభినందనీయమని, విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలని , చిన్నప్పుడే లక్ష్యాలను ఎంచుకుని చదువుకోవాలని పరిగి సిఐ శ్రీనివాస్ అన్నారు. అంకిత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పరిగి మండల పరిధిలోని కాళ్ళాపూర్ గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు నిర్వహించిన సంస్థ ఆధ్వర్యంలో కిట్స్ ( బ్యాగులు, మ్యాట్లు, చెప్పులు) పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... విద్యార్థి పాఠశాల దశలోనే క్రమశిక్ష నేర్చుకోవాలని సూచించారు. ఇంటి దగ్గర తల్లిదండ్రులను, పాఠశాల లో ఉపాధ్యాయులను గౌరవించడం నేర్చుకోవాలన్నారు. సెల్ ఫోన్ లు అవసరానికి మాత్రమే ఉపయోచించాలని సాధ్యమైనంత వరకు మంచి కోసం ఉపయోగించుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు కష్టపడి మిమల్ని చదివిస్తున్నారని, మీరు ఉన్నతంగా చదివి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, గ్రామానికి మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. పేద విద్యార్థులను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అంకిత సంస్థ బ్యాగులు, మ్యాట్ లు, చెప్పులు, పంపిణి చేయడం సంతోషకరమని అన్నారు. ఈ సందర్భంగా అంకిత సంస్థ ను అభినందించారు. అనంతరం పరిగి మాజీ జడ్పీటిసి చంద్రయ్య మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంత విద్యార్థులను దృష్టిలో ఉంచుకుని విద్యార్థులకు కిట్స్ పంపిణి చేయడం సంతోషామన్నారు. సంస్థ గతంలో జిల్లా వ్యాప్తంగా ఎన్నో సేవ కార్యక్రమాలు నిర్వహించిందని, ఇంకా పేద ప్రజలకు సేవా చేయాలని ఆకాంక్షించారు. ఇలాంటి సేవా చేసే సంస్థలకు పేద ప్రజలకు మా లాంటి వారి సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని పేర్కొన్నారు. కాళ్ళాపూర్ గ్రామంలో విద్యార్థులకు కిట్స్ పంపిణీ చేయడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అంకిత సంస్థ జిల్లా కో ఆర్డినేటర్ ప్రకాష్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి.వెంకటయ్య, ఎమ్మార్పి శ్రీశైలం, సంస్థ సిబ్బంది అనంత్ కుమార్, రవి, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆక్రమణలతో కుచించుకుపోయిన పకీరతాండ లింకు రోడ్డు

- సర్వే నిర్వహించి రోడ్డును పునరుద్ధరించాలంటున్న వివిధ తాండాల ప్రజలు, వాహనదారులు


ఆక్రమణలతో ఇరుకుగా మారిన పకీరతాండ లింకు రోడ్డు

మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూలై 01): మాడ్గుల మండలం దొడ్లపహాడ్ – అప్పారెడ్డిపల్లి ప్రధాన రహదారి నుండి పకీరతాండ వరకు మహాత్మాగాంధీ జాతీయ ఉపాధహామి పథకం నిధులతో నిర్మించిన మట్టిరోడ్డు ఆక్రమణలతో కుచించుకుపోయి ద్విచక్రవాహనాల రాకపోకలకు సైతం ఇబ్బందిగా మారిందని వివిధ తాండాల ప్రజలు, వాహనదారులు వాపోతున్నారు. గత కొన్నేండ్ల కిందట 15 ఫీట్ల వెడల్పుతో నిర్మించిన ఈ మట్టిరోడ్డు ఆక్రమణలకు గురై దొడ్లపహాడ్ ప్రధాన రహదారి సమీపంలో ఇరువైపు పొలాల వారు రాత కడీలు పాతడంతో ఇరుకుగా మారిందని, సంబంధితశాఖల అధికారులు వెంటనే స్పందించి ప్రభుత్వ నిధులతో నిర్మించిన రహదారి ఆక్రమణలను తొలగించి రోడ్డును పునరుద్ధరించాలని వారు కోరుతున్నారు.

# పెండింగ్ వేతనాల చెల్లింపుకు ఎంపిడిఓకు పంచాయతి కార్మికుల వినతి



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూలై 01):మాడ్గుల మండలంలోని వివిధ గ్రామపంచాయతిలలో పనిచేస్తున్న పంచాయతి కార్మికులు తమకు రావాల్సిన 8నెలల పెండింగ్ వేతనాలను చెల్లించేలా చర్యలు చేపట్టాలని కోరుతూ మాడ్గుల ఎంపిడిఓ పద్మావతికి వినతిపత్రం అందజేశారు. అంతకుముందు ప్రధాన కూడలిలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం నుండి మండల పరిషత్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతి వర్కర్స్ యూనయన్ రాష్ట్ర అధ్యక్షులు టంగుటూరి నర్సింహ్మారెడ్డి, జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు సూధిని రంగారెడ్డి, జిల్లా అధ్యక్షులు సయ్యద్ షరీన్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సయ్యద్ అజీమోద్దీన్, వివిధ గ్రామాల పంచాయతి కార్మికులు పాల్గొన్నారు.

# పాఠశాలల్లో "ఏక్ పేడ్ మా కే నామ్" కార్యక్రమం


పాఠశాల ఆవరణలో మొక్కలు నాటుతున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

కొడంగల్, మేజర్ న్యూస్ (జులై 1): భారత ప్రధాని నరేంద్రమోదీ పిలుపు మేరకు సోమవారం కొడంగల్ పట్టణంలోని బాలాజీనగర్, జీసీపీఎస్ పాఠశాలల విద్యార్థులు మొక్కలు నాటినట్లు ఉపాధ్యాయులు అబ్దుల్‌హక్, సుహాసిని తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఏక్ పేడ్ మా కే నామ్ (అమ్మకు గుర్తుగా వన మహోత్సవం) కార్యక్రమంలో భాగంగా ప్రతీ విద్యార్థి ఇంటి దగ్గర ఓ మొక్కను నాటి సంరక్షించాలని తెలిపారు. మొక్కలు నాటి సంరక్షించడంతో పర్యావరణ పరిరక్షణకు ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# తహసిల్దార్ కార్యాలయంలో చోరి

- పోలీస్ లకు పిర్యాదు చేసిన తహసిల్దార్

తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (జులై 01)ః తాండూరు తాసిల్దార్ కార్యాలయంలో దొంగతనం అయినా సంఘటన తాండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. సీఐ సంతోష్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం తాండూర్ తహసిల్దార్ కార్యాలయంలో సాయంత్రం ఏడు గంటల సమయంలో మాణిక్ నగర్ కాలానికి చెందిన రవి తండ్రి సైదయ్య (32) కార్యాలయంలోని సర్వే రూములో దొంగతనం చేస్తున్నాడనే విషయము కాలనీవాసులు తెలపడంతో తాసిల్దార్ తారా సింగ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు. నూతన సెక్షన్ల ఆధారంగా 305, 62 ప్రకారం కేసు నమోదు చేసుకోవడం జరిగిందని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# స్థానికసంస్థల్లో సత్తా చాటేందుకు బిఆర్ఎస్ శ్రేణులంతా సిద్ధం కావాలి

- పదవి కాలం ముగిసిన ప్రజా ప్రతినిధులకు గౌరవ వేతనం ఇవ్వలేని కాంగ్రెస్ ప్రభుత్వం
- కాంగ్రెస్‌పై వ్యతిరేకతతో సొంత జిల్లాలోనే ముఖ్యమంత్రికి ఓటమి చవిచూపిన ప్రజలు
- ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయం
- పదవీకాలంలో చేసిన సేవలు చిరస్థాయిగా నిలుస్తాయి – ఎమ్మెల్సీ నవీన్ కుమార్‌రెడ్డి











ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (జూలై 01): పాలమూరు జిల్లాకు చెందిన రాష్ట్ర ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా తీర్పు ఇచ్చిన జిల్లా ప్రజల ఆశీర్వాదంతో గెలిచిన తాను ప్రతి పక్షంలోనే ఉంటానని, పార్టీ మారనని మహబూబ్‌నగర్ శాసనమండలి సభ్యులు నగారకుంట నవీన్ కుమార్‌రెడ్డి చెప్పారు. సోమవారం సాయంత్రం ఆమనగల్లు పట్టణంలోని శ్రీలక్ష్మిగార్డెన్‌లో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కల్వకుర్తి నియోజకవర్గంలోని మండల ప్రజాప్రతినిధులకు తలకొండపల్లి ఎంపిపి నిర్మలశ్రీశైలంగౌడ్ అధ్యక్షతన ప్రజాసేవ పురస్కార సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల శాసనమండలి సభ్యులు నవీన్‌కుమార్‌రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నేత డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్‌కుమార్, తలకొండపల్లి జడ్‌పిటిసి, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత ఉప్పల వెంకటేష్, కడ్తాల్ జడ్‌పిటిసి జర్పుల దశరథ్‌నాయక్‌లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తో పాటు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, కల్వకుర్తి నియోజకవర్గంలోని వివిధ మండలాల ఎంపిపిలు, జడ్‌పిటిసిలు, ఎంపిటిసిలను సన్మానించి పురస్కారాలు అందజేశారు. అనంతరం జరిగిన సమావేశంలో ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో బిఆర్ఎస్ ఓటమికి కార్యకర్తల లోపమే కారణమని, బిజెపికి ఇన్ని ఓట్లు ఎక్కడివని ఆయన ప్రశ్నించారు. ప్రజా పాలన అని చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో మండల ప్రజా ప్రతినిధులకు కనీసం గౌరవ వేతనం ఇవ్వలేని దుస్థితిలో ఉందని, వారికి వెంటనే గౌరవ వేతనం అందించి పార్టీలకతీతంగా పాలన సాగించాలని ఆయన డిమాండ్ చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ప్రభుత్వం ప్రలోభాలకు పాల్పడినా బెదరకుండ ఉన్న తాను ప్రజా సమస్యలపై పోరాటం చేస్తానని ప్రకటించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించింది కేసీఆర్ అని, రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసిన బిఆర్ఎస్ ఓడిపోవడం దురదృష్టకరమన్నారు. ప్రజాబలం ఉన్న బిఆర్ఎస్ గత ఎన్నికలలో కొన్ని లోపాలతో ఓడిపోయిందని, స్థానిక సంస్థల ఎన్నికల్లో తమపార్టీ అభ్యర్థులకు భారీ విజయాన్ని చేకూర్చి పెట్టాలని, వచ్చే శాసనసభ ఎన్నికలలో కల్వకుర్తి నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగురవేయాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఆర్.ఎస్ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ కరోనా సమయంలో కార్పొరేట్ ఆసుపత్రుల పేరుతో కోట్లు గడిచిన వ్యక్తులు రాజకీయాలలోకి వచ్చి ప్రవచనాలు చెప్పడం దురదృష్టకరమన్నారు. ప్రజల కష్టాలే తన కష్టాలుగా భావించి విద్య, వైద్యం అందించడమే కాక గూడులేని నిరుపేదలకు ఇండ్ల నిర్మాణం చేపట్టడం, ఆపదలో ఉన్నవారికి సహాయం అందిస్తూ మానవసేవే మాధవసేవ అని సేవలు అందిస్తున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, జడ్‌పిటిసి ఉప్పల వెంకటేష్ సేవలు అభినందనీయమన్నారు. పదవికే విరామం కానీ, ప్రజాసేవకు విరామం కాదని పదవీకాలం ముగుస్తున్న ప్రజా ప్రతినిధులు ప్రజాసేవలో జీవితాంతం కొనసాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల ఎంపిపిలు మనోహరమ్మ, విజయ, ఎంపిటిసిలు కుమార్, లచ్చిరాం నాయక్, జడ్‌పి కో–ఆప్షన్ సభ్యుడు ముజాఫర్ రెహమాన్, తాజా మాజీ సర్పంచ్ లక్ష్మీనర్సింహ్మారెడ్డి, మార్కెట్‌కమిటి మాజీ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్‌రెడ్డి, వైస్ ఎంపిపి శంకర్ నాయక్, బిఆర్ఎస్ నాయకులు దశరథ్ నాయక్, కొమ్ము శ్రీనివాస్‌యాదవ్, ఏమిరెడ్డి జైపాల్ రెడ్డి , బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ జ్యోతిరావు పూలే హాస్టల్ తనిఖీ

- యాచారం ఎంపీపీ కొప్పు సుకన్య భాష
- విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలి
- పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టాలని ప్రిన్సిపాల్ కు సూచన

యాచారం మేజర్ న్యూస్ (జులై 01): యాచారం మండల పరిధి సమీపంలో మహాత్మా గాంధీ జ్యోతిరావు పూలే హాస్టలను యాచారం ఎంపీపీ కొప్పు సుకన్య భాష, మరియు ఎంపీడీవో నరేందర్ రెడ్డి అకస్మాత్తుగా తనిఖీ నిర్వహించారు. సోమవారం అనంతరం ఈ కార్యక్రమంలో భాగంగా.. ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని కోరారు. హాస్టల్లో భోజనం మౌలిక సదుపాయాలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. వసతిగృహాల పరిసరాలను పరిశీలించారు. విద్యార్థుల దుస్తులు ఉతికిన తర్వాత హాస్టల్ భవనం గోడకు ఆరేయడం ఆమె తప్పు పట్టారు. పారిశుద్ధ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టాలని ప్రిన్సిపాల్ ను ఆదేశించారు. విద్యార్థులతో కలిసి ఎంపీపీ భోజనం చేశారు. అందరూ బాగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. ఎంపిటిఓ నరేందర్ రెడ్డి హాస్టల్ రికార్డులను పరిశీలించారు. హాస్టల్ సమస్యలు ఏవైనా సరే మా దృష్టికి తీసుకురావాలని ప్రిన్సిపల్ కు సూచించారు.

... ప్రిన్సిపల్ మాట్లాడుతూ కోతుల సమస్య ఉందని తెలుపగా, కోతల సమస్యను పరిష్కరిస్తామని హామీ ఎంపీపీ హామీ ఇచ్చారు.. హాస్టల్లో 1280 మంది విద్యార్థులు ఉన్నారు. 35 మంది ఉపాధ్యాయులు బోధన చేస్తున్నారని ఆమె చెప్పారు. వీరికి రవాణా సౌకర్యం సాగర్ రోడ్డుపై బస్సు స్టాప్ సౌకర్యం కల్పించాలని అధికారుల దృష్టికి తెచ్చారు. ఎంపీపీ, ఎంపీడీవో స్పందించి హాస్టల్ సమస్యల పైన కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. హాస్టల్లో బాలికలు అత్యధికంగా ఉండడం వలన వారికి శాంతిభద్ర కల్పించే విధంగా యాచారం సీఐ శంకర్ కుమార్ కి ఎంపీపీ, ఎంపీడీవో పెట్రోలింగ్ వాహనం నిర్వహించాలని ఫోను చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు తాండ్ర రవీందర్, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోగి కార్ రమేష్, ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు వీరబొమ్మల శ్రీనివాస్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# నేడు ప్రపంచంలో వైద్య వృత్తి ఎంతో గొప్పదని పేరు ఉంది : డాక్టర్ శివారెడ్డి

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : వైద్యుడు అంటే 24 గంటలు వైద్య వృాఎత్తిలో ఉంటూ ఒక నిండు ప్రాణాన్ని కాపాడే వారినే డాక్టర్ అంటారని శ్రీ మీనాక్షి గ్లోబల్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ శివ రెడ్డి అన్నారు. నిజాంపేట్ కెఎన్ఆర్ కాలనీలోని శ్రీ మీనాక్షి గ్లోబల్ హాస్పిటల్ లో ప్రపంచ వైద్యుల దినోత్సవాని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్థోపెడిక్ డాక్టర్ బి రమేష్, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ అఖిలేష్ కుమార్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ శివారెడ్డి, అడ్మిన్ డాక్టర్ దీప్తి పాల్గొని హాస్పిటల్ లో పనిచేసే డాక్టర్స్ కు సిబ్బందికి మెమొంటలు అందించి కేక్ కట్ చేసి డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం హాస్పిటల్ ఆవరణలో బ్లడ్ డొనేషన్ క్యాప్ నిర్వహించగా అధిక సంఖ్యలో పాల్గొన్న యువతీ యువకులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేట్, కార్పొరేట్ ఆసుపత్రులలో ఏ వ్యక్తి కైనా ఉత్తమ చికిత్సను అందించి పేషంట్ ను కాపాడటంలో డాక్టర్లు ఎప్పుడు ముందుంటారని అన్నారు. జన్మనిచ్చేది అమ్మ అయితే ప్రాణం పోసేది వైద్యుడనే నానుడి ఉందని అన్నారు. తదనుగుణంగా డాక్టర్లు 24 గంటలు వైద్య వృాఎత్తిలో ఉంటూ పగలనక రాతన్రక కష్టపడుతూ కరోనా లాంటి ప్రాణాంతక రోగాలు వచ్చినప్పుడు కూడ తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టి ప్రజల ప్రాణాలను కాపాడింది వైద్యులే అన్నారు.

# మృతురాలి కుటుంబానికి మాజీ సర్పంచ్ ఆర్థిక సహాయం



కడ్తాల్, మేజర్‌న్యూస్ (జూలై 01): కడ్తాల్ మండలం మక్తమాధారం గ్రామానికి చెందిన అంఖ్యారి బాలమ్మ గతకొంత కాలంగా అనారోగ్యంతో బాద పడుతూ సోమవారం ఉదయం 5గంటల సమయంలో మృతి చెందింది. ఈ మేరకు విషయం తెలుసుకున్న ఆ గ్రామ మాజీ సర్పంచ్ ముదివెంటి సులోచనసాయిలు స్థానిక నాయకులతో కలిసి బాలమ్మ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి మూడువేల రూపాయల ఆర్థక సహాయం అందజేశారు. బాలమ్మకు నివాళులర్పించినవారిలో మాజీ వార్డు సభ్యులు, నాయకులు మహేందర్, యాదగిరి, యాదయ్య, జంగయ్య, అంజయ్య, చందు, శ్రీను, కృష్ణయ్య, చెన్నయ్య, సాయి, పంచాయతి కార్యదర్శి రాజు నాయక్ తదితరులు ఉన్నారు.

# గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి



కడ్తాల్, మేజర్‌న్యూస్ (జూలై 01): కడ్తాల్ మండలం గోవిందాయపల్లి గేట్ సమీపంలో శ్రీశైలం– హైద్రాబాద్ జాతీయ రహదారిపై నడుచుకుంటూ వెళ్తున్న 45యేండ్ల వయస్సున్న ఓ వ్యక్తిని గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో అతను అక్కడికక్కడే మృతిచెందినట్లు కడ్తాల్ సి.ఐ శివప్రసాద్ తెలిపారు. గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సంఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదుచేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కల్వకుర్తి ప్రభుత్వాసుపత్రికి తరలించి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. సదరు వ్యక్తి గుర్తించి ఎవరికైనా ఆచూకి తెలిస్తే కడ్తాల్ పోలీస్‌స్టేషన్ 8333993536 నంబర్‌కు గాని, 9493628100 నంబర్‌కు గాని సమాచారం ఇవ్వాలని సి.ఐ శివప్రసాద్ కోరారు.

# రూ. 10.05లక్షలు పలికిన ఆమనగల్లు తైబజార్ వేలం



ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (జూలై 01): ఆమనగల్లు తైబజార్‌కు సోమవారం వేలం పాట కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక మున్సిపాలిటి కార్యాలయ ఆవరణలో కమీషనర్ వసంత, చైర్మన్ రాంపాల్‌నాయక్‌ల ఆధ్వర్యంలో రాబోవు 9 నెలలకు గాను నిర్వహించిన ఈ వేలం పాటకు స్థానక నాయకులు, వ్యాపారులు 24 మంది పాల్గొనగా అత్యధికంగా ఆమనగల్లు పట్టణానికి చెందిన తాళ్ల జగన్ 10లక్షల 5వేల రూపాయలకు తైబజార్‌ను వేలంలో పాడి కైవసం చేసుకున్నాడు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ దుర్గయ్య, కౌన్సిలర్లు కృష్ణ, విక్రంరెడ్డి, కృష్ణయాదవ్, విజయకృష్ణ, చెన్నకేశవులు, లక్ష్మణ్, శ్రీధర్, మున్సిపల్ ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్లైవుడ్ తయారీలో 68వ సంవత్సరాల విశిష్టతను చాటుకున్న డ్యూరోప్లై

హైదరాబాద్, మేజర్ న్యూస్: డ్యూరోప్లై, భారతదేశవు ప్రీమియం ప్రముఖ ప్లైవుడ్ కంపెనీలలో అత్యంత అనుభవం కలిగినది, ప్లైవుడ్ తయారీలో దాని వారసత్వాన్ని కొనసాగిస్తూ 68వ సంవత్సరవు ఎక్సలెన్స్, లెగసీని సగర్వంగా సెలబ్రేట్ చేసుకుంటుంది. ఈ మైలురాయిని చేరుకోవడం అనేది కస్టమర్ సంతృాఎప్తి, నాణ్యత మాత్రమే కాకుండా ఆవిష్కరణల పట్ల దశాబ్దాల తరబడి దాని నిబద్ధతను సూచిస్తుంది. డ్యూరోప్లై దాని ప్రధాన వాటాదారులు

– కస్టమర్లు, ఉద్యోగులు, డీలర్లు, కాంట్రాక్టర్లు మరియు కార్పెంటర్లతో ఈ రోజును సెలబ్రేట్ చేసుకుంది. భారతదేశ వ్యాప్తంగా తన మొత్తం 16 బ్రాంచులలో తన ప్రధాన వాటాదారులను సత్కరించడానికి కంపెనీ పలు కార్యక్రమాలను నిర్వహించింది. మిస్టర్ అఖిలేష్ చిట్లాంగియా, మేనేజింగ్ డైరెక్టర్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, డ్యూరోప్లై ఇలా అన్నారు, మా క్లయింట్ల ఇళ్లు, కార్యాలయాల లోపలి భాగాలను బ్లాక్ బోర్డు, ప్లైవుడ్, వెనీర్లు తరతరాలుగా ఉండే డోర్లతో అమర్చే మా ప్రయత్నంలో, దేశానికి సేవ చేస్తున్నందుకు మాకు గౌరవం ఉంది. కస్టమర్ సంతృాఎప్తిపై మా దీర్ఘకాల దృాఎష్టి కారణంగా, మేము మా క్లయింట్ల అవసరాలను గుర్తించి, వాటిని తీర్చగల ఉత్పత్తులను రూపొందిస్తామని హామీ ఇచ్చే వినూత్న సంస్కృాఎతిని డ్యూరోప్లైలో పెంపొందించగలిగాము.